

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 30 జులై 2025

పేజీలు 13


పట్టించుకోని అధికారులు

➤ అధికారుల అండదండలతో యథేచ్ఛగా అక్రమ మట్టి రవాణా

➤ పట్టపగలే మాయం అవుతున్న మట్టి.. యథేచ్ఛగా అక్రమ తరలింపు

## ఆగని మట్టి అక్రమ రవాణా..



4లో..



### పోస్టర్ అడాప్షన్ గోడ పత్రికలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

మిగతా 5లో..








8 లో

తిరుమలలో ఘనంగా

## గరుడ పంచమి








అంతరాష్ట్ర మోటార్

## బైక్ దొంగల అరెస్టు..

వివరాలు 5లో..



ఆటో మ్యుటేషన్‌తో

## ఆస్తి మార్పు సులభతరం

కమిషనర్ ఎన్.మౌర్య

వివరాలు 8లో..







## ఏపీలో శాంతి భద్రతలపై వైసీపీ ఎంపీ గురుమూర్తి ఆందోళన

**లోక్ సభలో రూల్ 377 ద్వారా కేంద్రం దృష్టికి మిథున్‌రెడ్డి అక్రమ అరెస్టు అంశం**



**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతి భద్రతల అంశాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం మేటర్ అండర్ రూల్ 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు క్షీణించాయని, పరిస్థితి విషమంగా మారిందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రమాదకరమైన దాడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఈ సమావేశాలలో తనతో పాటు ఉండాల్సిన తన సహచరుడు, రాజంపేట ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పి.వి.మిథున్ రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం గురించి ప్రస్తావించారు. ఇదొక్క సంఘటనే కాదని, ఇవన్నీ కుట్రల శ్రేణిలో భాగమని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిని బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఇవన్నీ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలుగా భావించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడం మాత్రమే కాకుండా, న్యాయం, సమానత్వం, ప్రాతినిధ్య పరంగా పాలన అనే సూత్రాల ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలన కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, రాజ్యాంగం అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలి ఎంపీ కోరారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారబోర్డు ఏర్పాటు చేయండి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు.కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమాచార హక్కు చట్టము - 2005 మేరకు సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు మరియు మండల స్థాయి అధికారులతో అవగాహన సమావేశమును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సమాచారము కోరుతూ ఎవరయినా దరఖాస్తు చేసుకున్నపుడు నిర్నీత కాల వ్యవధి లోపల తగు సమాచారమును సంబంధిత దరఖాస్తు దారునకు ఇచ్చి తగు రశీదు పొందాలని తెలియచేశారు. మరియు సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు తెలిపిన సందేహాలకు సమాధానములు తెలిపారు. కార్యాలయముల వద్ద సమాచార హక్కు చట్టము బోర్డులను తప్పక ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో విజయకుమార్, పంచాయతీ ఈవో నాగరత్నమ్మ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### పట్టు రైతులను మరింత ప్రోత్సహించేందుకు

## ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడు అండ

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్. మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ పట్టు రైతులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కర్ణాటక రాష్ట్రం మైసూరు ప్రాంతంలో పండిస్తున్న పట్టు విధానంపై అవగాహన పొందేందుకు మంగళ వారం కుప్పం పట్టు రైతుల విజ్ఞాన యాత్ర బస్సును పచ్చ జెండా ఊపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపిఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నంలు ప్రారంభించారు.నూతన విధానంలో పట్టు రైతులను మరింత ప్రోత్సహించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన ఉంటుందని వారి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 1న రోప్ స్కిప్పింగ్ పోటీలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆగస్టు 1వ తేదీ నుంచి లిటిల్ స్టార్ పాఠశాల క్రీడామైదానంలో జిల్లాస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలు ప్రారంభించనున్నట్లు ఆ అసోసియేషన్ కార్యదర్శి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నుంచి 10, 12,14, 17, 19 ఏళ్ల లోపు విభాగాల్లో బాల బాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ క్రీడా నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ప్రవేశ రుసుము 100 రూపాయలు తోపాటు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరు కాగలరని తెలిపారు. పూర్తి వివరాలకు 8897626392 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతి స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం లో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజం తయారు చేయడమే పి-4 సర్వే లక్ష్యం: కౌన్సిలర్ జాకీర్



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని పి-4 సర్వే యొక్క లక్ష్యము గురించి వివరిస్తూ వార్డు సచివాలయం 3 లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జాకీర్ మాట్లాడుతూ.. పేదరికం లేని సమాజమును తయారు చేయడమే పి-4 సర్వే యొక్క లక్ష్యము అని తెలిపారు. పేదవారిని ఆర్థిక సామాజిక రంగాల్లో తీసుకొచ్చే విధంగా సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. పేదలను ధనికులను భాగస్వామ్యం చేసేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జాను భాష, వీఆర్వో రాయుడు, అడ్మిన్ సెక్రటరీ కవిత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కన్నీటి గాథ.. న్యాయం కోసం ఎదురుచూస్తున్న వైనం



**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు మండలం సిరువణంభూదురు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రాజు ఒకప్పుడు తన కుటుంబంతో సంతోషంగా జీవించేవాడు.కానీ 2018లో జరిగిన ఓ ఘోర రోడ్డు ప్రమాదం అతని జీవితాన్నే తుడిచిపెట్టేసింది. ఆటో యాక్సిడెంట్ వల్ల స్పైనల్ కార్డుకు గాయం. అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యాడు రాజు. ఆ సంఘటన తర్వాత కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైంది.భర్తకు సేవలు అందిస్తూ పిల్లలని పోషిస్తూ భార్య ఒంటరిగా పోరాడుతోంది. పిల్లల చదువులు ఆహారం ప్రతిదీ భారంగా మారింది.ప్రస్తుతం ఆయనకు అందే పెన్షన్ నెలకు కేవలం రూ.6000 మాత్రమే. ఈ మొత్తంతో కుటుంబాన్ని నెట్టుకొట్టడం అసాధ్యం. పూర్తి వికలాంగుడిగా ఉన్న రాజు, తనకు కనీసం రూ.15,000 పెన్షన్ ఇవ్వాలని, ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు. కుటుంబానికి తక్షణమే సహాయం అందించాలి. ఇది కేవలం ఓ కుటుంబపు బాధాకరమైన కథ కాదు ఇది ప్రభుత్వానికీ, సమాజానికీ హృదయపూర్వక విజ్ఞప్తి. కుటుంబ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ఆర్థిక మరియు వైద్య సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### ఎంబియు యూనివర్సిటీలో కాగ్నిజెంట్‌పై

## ప్రీ-ప్లేస్‌మెంట్ సెషన్ నిర్వహణ



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** క్యాంపస్ ఎంగేజ్‌మెంట్‌లో భాగంగా, కాగ్నిజెంట్ పై మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ప్రీ-ప్లేస్‌మెంట్ సెషన్‌ను నిర్వహించింది, దీని ద్వారా చివరి సంవత్సరం బి.టెక్ విద్యార్థులను విలువైన పరిశ్రమ అంతర్దృష్టులు మరియు కెరీర్ సంసిద్ధతతో సిద్ధం చేశారు. ఈ సెషన్‌కు గ్లోబల్ డెలివరీ భాగస్వామి రాఘవేంద్ర కులకర్ణి నాయకత్వం వహించారు, వారు కొత్త ఐటీ ట్రెండ్‌లు, నియామక ప్రక్రియలు మరియు సేల్స్‌ఫోర్స్, సర్వీస్‌నౌ మరియు జావా వంటి ప్లాట్‌ఫామ్‌లలో నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండ్ గురించి చర్చించారు. వృత్తిపరమైన విజయానికి నిరంతర అభ్యాసం మరియు అనుకూలత యొక్క ప్రాముఖ్యతను కులకర్ణి కూడా నొక్కి చెప్పారు.అదనంగా, సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ జితేందర్ సింగ్, జెన్సి ప్రోగ్రామ్ ద్వారా కాగ్నిజెంట్ యొక్క 2026 ఫ్రెషర్ నియామక చొరవల అవలోకనాన్ని అందించారు. ఈ ప్రోగ్రామ్‌లో జెన్‌సి (ఎంట్రీ-లెవల్ పాత్రలు), జెన్‌సి ప్రో (ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌లు) మరియు జెన్‌సి నెక్స్ట్ (పూర్తి-స్టాక్ డెవలప్‌మెంట్) ఉన్నాయి. ప్రతిభను పెంపొందించడం మరియు పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో కాగ్నిజెంట్ అంకితభావాన్ని నొక్కి చెప్పే ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల విభాగంతో సెషన్ ముగిసింది.ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రాంరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సారధి, కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. ఢిల్లీ బాబు హాజరై విద్యార్థులు కెరీర్‌లో రాణించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు.

### బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం

## చట్టరీత్యా నేరం

**- ఏర్పేడు సీఐ శ్రీకాంత్‌రెడ్డి**

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు పోలీస్ స్టేషన్ సీఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఓపెన్ బూజింగ్ ప్లేసెస్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించడం చట్టరీత్యా నేరమని, కావున ఎవరైనా అతిక్రమించిన ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు పోలీస్ స్టేషన్ ఎస్సై, ఏర్పేడు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో జనసేనకు ప్రాధాన్యత కల్పించాలి..

**- మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో ఉన్న జనసేన పార్టీ నాయకుల కు నామినేటెడ్ పదవుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ కోరారు. మంగళవారం తిరుపతి కి చేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డిని డాక్టర్ హరి ప్రసాద్ మర్యాదపూర్వ కలిసి కలంకారి శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో జనసేన పార్టీకి చెందిన తంబళ్లపల్లి పుంగనూరు పీలేరు నియోజకవర్గాలలో నాయకులు పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీ అభివృద్ధి కోసం ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా కృషి చేశారని, వారికి రాబోయే రోజుల్లో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో తగు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. సెట్టిగుంట చెక్క బొమ్మలు, వనిపెంట బ్రాంచ్, లక్కీగారిపల్లి రాజారాణి డాల్స్,రాయచోటి రెడ్ శాండిల్ వుడ్ కార్వింగ్, ఎర్రకోట అంగళ్లు, హస్త కళాకారులకు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తిరుపతి జిల్లాలో ఇటువంటి హ్యాండీక్రాఫ్ట్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో అన్నమయ్య జిల్లాలో కూడా కలెక్టర్ అధ్యక్షతన హస్తకళాకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు కావలసిన సదుపాయాలపై సమావేశం నిర్వహిస్తే బాగుంటుందని మంత్రి కోరారు. అందుకు మంత్రి సుముకుత వ్యక్తం చేసి త్వరలో సమావేశ తేదీని నిర్ణయించి సమాచారం అందిస్తామని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు హామీ ఇచ్చారు.

## చిత్తూరు పర్యాటక అభివృద్ధికి తోడ్పడాలి

**- మంత్రి కందుల దుర్గేష్‌కు జనసేన వినతి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** త్తూరు నియోజక వర్గంలో పర్యాటక రంగ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు జనసేన పార్టీ చిత్తూరు పిఓసి సభ్యురాలు ఆరని కవిత వినతిపత్రాన్ని అందజేశారు. తిరుపతి పర్యటనలో ఉన్న మంత్రిని మంగళవారం ఆమె కలిసి ఈ విషయమై వినతి చేశారు. ఈ సందర్భంగా ఆరని కవిత మాట్లాడుతూ.... "దేశవిదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి వస్తున్నారు. అయితే తిరుపతికి సమీపంలోనే ఉన్న చిత్తూరు నియోజకవర్గంలోని కాణిపాకం, అరగొండ పులిగుండు,నెమలికొండ, పర్యాటక ప్రదేశాల్లో సరైన వసతులు లేక పర్యాటకులు వెనుదిరుగుతున్నారు," అని తెలిపారు. పర్యాటక అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ఆమె పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, పర్యాటక అభివృద్ధికి సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చినట్లు ఆరని కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల అధ్యక్షుడు టి. రూప్ కుమార్, చిత్తూరు జనసేన క్లస్టర్ ఇంచార్జ్ వీరం వినోద్, మురళి, జ్యోతిశ్వర్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో గరుడ పంచమి వేడుకలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు వద్ద వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు మంగళవారం నాగుల పంచమి (గరుడ పంచమి) మాస వారాహీ పంచమి సందర్భంగా. మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో శ్రీ వారాహి దేవికి ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పృథ్వీ సూక్త యుక్త మృత్తికా పూజ, మంత్ర హోమము అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఆనంతరం శ్రీ వారాహీ దేవికి దివ్య పృథ్వీ సూక్తంతో జరిగిన ప్రత్యేక మృత్తికను భక్తులకు ప్రసాదంగా వితరణ చేయడము జరిగింది. నాగుల పంచమి (గరుడ పంచమి) సందర్భముగా నాగదేవతకు పంచామృత అబి షేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 500 మంది భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారన్నారు.

## జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులను పూర్తి చేయాలి : జేసీ శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డెప్యూటీ తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా నాగ పంచమి గరుడ పంచమి



**తిరుపతి కల్చరల్ మేజర్‌న్యూస్:** తిరుపతిలో శ్రావణమాసం నాగ పంచమి గరుడ పంచమిని పురస్కరించుకొని తిరుపతి అన్నమాచార్య కళామందిరం లోపల ఉన్న నాగాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ముందుగా నాగాలమ్మకు అభిషేకం నిర్వహించి అనంతరం శోభాయమానంగా అలంకరించారు. నైవేద్యం సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు మాట్లాడుతూ హైందవ సంస్కృతిలో పశు పక్షాదాలను కూడా దైవ స్వరూపులుగా భావించి పూజించడం జరుగుతుందని వివరించారు. నేడు గరుడ పంచమి, నాగ పంచమి రోజున మావిష్ణువుకు అత్యంత సన్నిహితులైన పాముని గరుత్మంతుని పూజించడం సకల శుభాలకు నాంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ స్వామి గుండాల గోపీనాథ్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, కళ్యాణి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## పిడిఎస్యు వైజ్ఞానిక తరగతుల గోడపత్రికల ఆవిష్కరణ



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) రాష్ట్ర స్థాయి విద్యా,వైజ్ఞానిక తరగతుల గోడపత్రికలను మంగళ వారం తిరుపతి నారాయణపురంలోని పిడిఎస్యు కార్యాల యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సునీల్,జిల్లా కార్యదర్శి లోకేష్,జిల్లా అధ్యక్షుడు జాకీర్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 4,5,6 తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర విద్యారంగ పరిస్థితులు- కర్తవ్యాలు,పిడిఎస్యు నిర్మాణం-పని విధానం,సోషల్ మీడియా ప్రభావం -ఫలితాలు- దుష్ఫలితాలు, జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై నాయకులు వివరిస్తారని తెలియజేశారు. ఈ సమావేశాలకు విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాలెంలో మంగళవారం టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గూడూరు నియోజవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునిల్ కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని బాణా సంచా కాల్చుతూ ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపించారు. గజా మాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి ప్రజలకు కరపత్రాను అందజేశారు.నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరు పల్లి గ్రామ పంచాయతీ ఎస్టీ కాలనీ నందు 5.00 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. నెల్లూరు పల్లి కొత్త పాలెం పంచాయతీ నందు 31.60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసినట్లు తెలిపారు.

**నెల్లూరు పల్లి కొత్తపాలెంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం**

నెల్లూరు పల్లి కొత్తపాలెం టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి తన సొంత బంగాళ ను తెలుగుదేశం పార్టీ కార్యాలయం గా మార్చారు. నూతన హంగులు ఏర్పాటు చేసి పట్టణాలకు దీటుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయం ను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. పార్టీ కార్యాలయం ను ఏర్పాటు చేసిన మోహన్ రెడ్డినీ ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కోట మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటి సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్,టీడీపీ సీనియర్ నేత, ఊనుగుంట పాలేం ప్యాక్ అధ్యక్షులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి.చిల్లకూరు దశరథ రామిరెడ్డి, పెన్నక్క చెరువు నీటిసంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి, ఎంపీటీసీ షంశుద్దీన్,కొత్త పాలేం ఎంపీటీసీ నారాయణ, కొత్త పాలెం సర్పంచ్ బందెల ప్రసన్న, టీడీపీ నాయకులు పలగాటి జితేంద్ర రెడ్డి,మాజీ మండల టీడీపీ అధ్యక్షులు పాదర్తి కోటేశ్వర రెడ్డి, పలగాటి జితేంద్ర రెడ్డి, పల్లె మల్లు వెంకటకృష్ణ రెడ్డి, రమేష్, పాదర్తి కోటేశ్వర రెడ్డి, కోకర్ల మధు యాదవ్, మర్రి పోలయ్య, చాపల శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనధికార లేఅవుట్ క్రమబద్ధీకరణ స్కీంలో సవరణలను వినియోగించుకోవాలి : మున్సిపల్ కమిషనర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప మెంట్ శాఖ ఈనెల 26న జారీ చేసిన జీఓ ఎంఎస్. నెంబర్ 34 ప్రకా రం లేఔట్ క్రమబద్ధీకరణ స్కీం 2020కి ప్రభుత్వం కొన్ని సవరణలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. 2025 జూన్ 30కి ముందు రిజిస్ట్రేషన్ అయిన లేఔట్లు లోని ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము, 14% ఓపెన్ చెల్లించి క్రమదీ కరించుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. కుప్పం మున్సిపల్ పరిధిలోని రిజిస్ట్రేషన్ అయిన అన్ని లేఔట్లు, ప్లాట్లను ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 10 శాతం పబ్లిక్ ప్లేస్ లేదా 14 శాతం పబ్లిక్స్ పీనలైజేషన్ చార్జీలతో సహా చెల్లించి క్రమద్దీక రించుకోవాలన్నారు. లేఔట్ల యజమానులు, డెవలపర్లు, కొనుగోలుదారులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అనధికార లే అవుట్లు వేసిన డెవలపర్లు లేదా భూమి యజమానులు లేదా నాన్ లేఔట్ యజమానులు ముందుగా వారి అనధికార లేఔట్ లోని అన్ని ప్లాట్లు వివరములు లేఅవుట్ స్కెచ్ ను వెంటనే కుప్పం మున్సిపల్ కార్యాలయములో స్వయంగా కానీ వారి ప్రతినిధి ద్వారా గాని అందజేయవచ్చు అన్నారు. అవసరమైన వివరాలు, సలహాలు కొరకు కుప్పం మున్సిపల్ కార్యాలయము టౌన్ ప్లానింగ్ విభాగంలో సంప్రదించి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మురళీ కృష్ణా, కౌన్సిలర్ జాకీర్ అహ్మద్, లేఅవుట్ల యజమానులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ మహదేవ్ సైనికులకు సెల్యూట్



**గూడూరు మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పెహల్గాంలో పర్యా టకులపై జరిపిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ముష్కరులను ఎన్‌కౌంటర్ చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు దయాకర్ తెలిపారు. మంగళవారం మహ దేవ్ వద్ద ఉగ్రవాదుల హతమార్పిడిని పురస్కరించుకొని టవర్ క్లాక్ సెంటర్ ప్రాంతంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ మహదేవ్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ నాయుడు,మహిళా నాయకురాలు బిందు రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎం రవీంద్ర, బాలకృష్ణ గౌడ్, కోశాధికారి నిరంజన్, పట్టణ ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, గుమ్మడి శ్రీనివాసులు, బల్లి ప్రభాకర్, ఓబీసీ మోర్చా నాయకులు కటికాల సురేష్ బాబు, యువ మోర్చా నాయకులు శివకుమార్, మధిర సునీల్ కుమార్, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరాశ్రయ చిన్నారులకు ఎమ్మెల్యే ఆపన్న హస్తం



**గూడూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని విందూరు గ్రామం గిరిజన కాలనీలో తల్లి తండ్రులను కోల్పోయి నిరాశ్రయులైన చిన్నారులకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆపన్న హస్తం అందించారు. గిరిజన చిన్నారి ఏకోలు శివ తన సొంత తమ్ములను, చెల్లిని పోషిస్తున్న విషయం తెల్సుకున్న ఎంఎల్ఏ ఆ కుటుంభం దగ్గరకు తన ప్రతినిధులను పంపి కుటుంబ పరిస్థితులను పరిశీలించి సాయం అందించారు. వారిలో చిన్నవాడిని చెన్నూరు ఎస్‌టి గురుకులం నందు ఐటిడిఎ అధికారులు ద్వారా చేర్పించారు. అలాగే క్షయ వ్యాధితో బాధపడుతున్న సోదరినిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ కు పంపిచారు.

## నుతన విద్య సంస్కరణలపై ప్రిన్సిపాళ్లకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడి యట్ విద్యలో 2025-26 విద్యా సంవత్స రంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన సంస్కరణలపై తిరుపతి జిల్లాలోని అన్ని యాజమాన్యాల కళాశాలల ప్రిన్సిపాల్స్ కు మంగళవారం ఎస్వీ జూనియర్ కళాశాలలో ఆర్ఐఓ రాజశేఖర్‌రెడ్డి అవగాహన కల్పించా రు. ఇందులో సిలబస్ మార్పు, సబ్జెక్టు కల యిక(కాంబినేషన్), ప్రశ్నాపత్రంలో మార్పు లను తెలియజేశారు. ఎంసెట్, నీట్ పోటీ పరీక్షలకు ఎదుర్కొనెల అవగాహన కల్పిం చారు. ఇంటర్ లో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎంఇసి, హెచ్ఇసి గ్రూపులను తీసుకుంటార న్నారు. ఈ గ్రూప్ సబ్జెక్టులతో పాటు పార్ట్ 1గా ఇంగ్లీష్, పార్ట్ 2 లో ద్వితీయ భాషగా తెలుగు, సంస్కృతం, ఉర్దూ, అరబిక్, తమిళ్, కన్నడ, పర్షియా, ఒరియా, ఫ్రెంచ్ లేదా ప్రధాన సబ్జె క్టు లైన మ్యాథ మెటిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్, లేదా మైనర్ సబ్జెక్టు లైన జాగ్రఫీ, లాజిక్, పబ్లిక్ అడ్మినిస్ట్రే షన్, మోడ్రన్ లాంగ్వేజ్ ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ లలో ఒక సబ్జెక్టును ఎంపిక చేసుకోవ చ్చని ఆర్ఐఓ తెలిపారు. ఎంపిసి విద్యార్థులు అడిషనల్ 6వ సబ్జెక్టుగా బయాలజీని, బైపిసి విద్యార్థులు 6వ సబ్జెక్టుగా మ్యాథమెటిక్స్ ను ఎంపిక చేసుకోవచ్చు అన్నారు. అడిషనల్ సబ్జెక్టును ఎంపిక చేసుకున్న విద్యార్థులు ఇంజనీరింగ్ (ఎంసెట్) మెడికల్ (నీట్) ఎంట్రెన్స్ పరీక్షలకు అర్హులని తెలిపారు. ప్రధాన సబ్జెక్టులలో ఉత్తీర్ణత చెంది, ఒకవేళ అడిషనల్ సబ్జెక్టులలో ఉత్తీర్ణత చెందకున్నా, ఇంటర్ పాస్‌గా పరిగణించడం జరుగు తుందని తెలియజేశారు. ఈ సంస్కరణల్లో భాగంగా మ్యాథమెటిక్స్ ఎ,బి సబ్జెక్టులను విలీనం చేసి మ్యాథమెటిక్స్ సబ్జెక్టుగా, బోటనీ, జువాలజీ సబ్జెక్టులను విలీనం చేసి బయాలజీ సబ్జెక్టుగా ఈ ఏడాది మొదటి సంవత్సరం విద్యార్థులకు అమలు చేస్తున్నారు. ద్వితీయ సంవత్సరంలో గ్రూపుల్లో గాని సబ్జెక్టుల విలీనంలో గాని, ప్రశ్నాపత్రాల్లో గాని ఎలాంటి మార్పు లేదు అని స్పష్టం చేశారు.



# ఆగని మట్టి అక్రమ రవాణా.. పట్టించుకోని అధికారులు

**అధికారుల అండదండలతో యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా**

**పట్టపగలే మాయమవుతున్న మట్టి**

**చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ తవ్వకాలు**

**రియల్ ఎస్టేట్ బిజినెస్‌కు మట్టి తరలింపు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మట్టి, ఇసుక రవాణాపై కఠిన నిబంధనలు విధించినా మట్టి మాఫియా మాత్రం విచ్చలవిడిగా మట్టినితరలిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కుప్పం మండలం పరిధిలో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా ఆగడం లేదు.ఎవరు ప్రశ్నించినా.. అడ్డుకున్నా అగేది లేదన్నట్లుగా యథేచ్ఛగా పెద్ద ఎత్తున జరుగుతోంది. సెలవు రోజులు వస్తే చాలు అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ ఆ రోజు లక్షలాది రూపాయల విలువైన మట్టి రవాణా జరుగుతున్నా అధికారులు తమకు ఫిర్యాదు అందలేదంటూ తమ బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గత కొద్ది నెలలుగా మండల పరిధిలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆసరాగా తీసుకొని మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు మట్టి వ్యాపారులు అధికారులను, రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుని తమకు ఎదురే లేదన్న ధోరణిలో తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాలపై పత్రికలలో కథనాలు వెలువడుతున్నా ఏ స్థాయిలోనూ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అక్రమవ్యాపార సామ్రాజ్యాన్ని కొందరు వ్యాపారులు తమను ఎవరూ నియంత్రించలేరన్న ధీమాను ప్రదర్శిస్తున్నారు. అక్రమ వ్యాపారం ఏ రకమైన అడ్డంకులు లేకుండా సాగడం వెనుక భారీస్థాయిలో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు కుప్పంలో ప్రచారం జరుగుతుంది.

**ఒక రాజకీయ నాయకుడి అభయహస్తం...** పత్రికలలో అక్రమ మట్టివ్యాపారంపై కథనాలు వెలువడుతుండటంతో మట్టివ్యాపారులు రాజకీయ నాయకులను ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ క్రమంలో వ్యాపారులకు ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు అన్ని తానై వెనుక ఉంటూ ముందు అభయహస్తం ఇచ్చి అండగా ఉంటామని, వ్యాపారాన్ని కొనసాగించమని భరోసా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మట్టి రవాణా సందర్భంగా ఆర్థికంగా పలు స్థాయిల్లో సెటిల్‌మెంట్ చేసేందుకు రవాణా చేసే వాహనాల స్థాయిని బట్టి ఒక్కో వాహనానికి గరిష్ఠంగా కొంతవరకు సిండికేట్ వ్యాపారులు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. దీనిని బట్టి ఆర్థిక లావాదేవీలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో స్పష్టం అవుతుందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఆదివారం దాసే గౌనూరు పంచాయతీ బైరుగానిపల్లి చెరువులో పరిసరాలల్లో పక్కనే ఉన్న అక్రమ లే అవుట్లకు మన్ను తొలుతూ భారీస్థాయిలో తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో రవాణా జరిగింది. అక్రమ మట్టి రవాణా అడ్డుకోవడానికి ఏ అధికారి వెళ్ళినా ఓ ఆ నాయకుడి..? నుండి వెంటనే ఫోన్ వస్తుందని.. విమర్శలు వస్తున్నాయి. అక్రమార్కులను కొమ్ము కాస్తున్న ఇలాంటి నాయకులపై అధిస్థానం చర్యలు తీసుకోవాలని, అలాంటి వారి వలనే పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నారని సీనియర్ నాయకులు, ప్రముకులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

**రియల్ ఎస్టేట్ బిజినెస్‌కు అక్రమ మట్టి తరలింపు**

కుప్పం మండల పరిధిలో మట్టి అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారింది. లైసెన్సు లేని ట్రాక్టర్ డ్రైవర్లతో యధేచ్ఛగా మట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు. రాత్రిళ్ళు, సెలవుదినాల్లో పని ముగించుకోవాలని వీఆర్వోలు ఇస్తున్న సలహాలతో వ్యాపారులు ముందుకు సాగుతున్నారు. మట్టి దందాలో యజమానులు అధికారుల చేతులు తడిపారని, అందుకే పట్టించుకోవడం లేదని ప్రముఖులు ఆరోపిస్తున్నారు. సదరు అధికారులు స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**స్పందించని అధికారులు...** లేఅవుట్ నుంచి మట్టి తరలింపుపై లబ్ధిదాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని ప్రముఖులు విమర్శిస్తున్నారు. రెటవెన్యూ శాఖ అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలున్నాయి.

**నియంత్రణ లేని అతివేగం...** మట్టి రవాణా చేసే ట్రాక్టర్ల వేగానికి ఇతర వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు లోడ్డులు వేయాలనే లక్ష్యంతో వాహనాలను అత్యంత వేగంగా గమ్యస్థానానికి చేర్చి అక్కడి నుంచి తిరిగి చెరువుకు వెళ్తున్నాయి. ఈ క్రమంలో ప్రమాదాలు జరుగుతాయనే ఆరోపణలు, ఆందోళన వ్యక్తమవుతుంది. మట్టి రవాణా చేసే పలు ట్రాక్టర్లకు కనీసం సరైన డాక్యుమెంట్స్ కూడా లేవనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా వాహనాలకు సంబందించిన ఇన్సూరెన్స్ పత్రాలు కూడా లేకపోవడంతో ప్రమాద సమయంలో భారీనష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఫిట్‌నెస్ లేని వాహనాలను కూడా మట్టి రవాణాకు వినియోగిస్తున్నారని పలువురు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక పలు అనుమనాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఇటు అధికారులు,అటు రాజకీయ నాయకుల అండదండల నేపథ్యంలో అక్రమ మట్టి వ్యాపారం భారీ స్థాయిలో కొనసాగుతోంది.

# సుపరిపాలన తొలి అడుగు అదిరిందయ్య మూర్తి

## ఎమ్మెల్యే విజయశ్రీకి ఘన స్వాగతం పలికిన పుట్టు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరి పరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా చేపట్టారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా.నెలవల విజయ శ్రీ. మంగళవారం మండల ఫరిధిలోని దామా నెల్లూరు పంచాయితీలో సుపరి పరిపాలన కార్యక్రమానికి విచ్చే సిన ఎమ్మెల్యే విజయశ్రీకి పంచాయితీకి చెందిన ప్రముఖ జెమిని గ్రూపు సిఇఓ పుట్టు రమణ మూర్తి పుట్టు విజయ కుమార్ తప్పెట్లు, బాణ సంచా,మహిళల చేత హారతిలతో పూలబాట వేసి తమ పంచాయితీలోకి ఎమ్మెల్యే దంపతులకు గజమాల పూల కిరీటాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందిస్తూ ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డేగవారికండ్రిగలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధుక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చి న హామీలు సూపర్ 6 పథకాలను అమలు చేస్తూ ఇటు సంక్షేమం. అటు అభివృద్ధి చేస్తూ పరిపాలన సాగిస్తున్నారన్నారు. గత వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పులు చేసి పోయిన సంగతి తెలిసిందే అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాసంక్షేమమే ప్రభుత్వలక్ష్యం గా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. గత పాలనలో అమ్మ ఒడి పేరుతో ఒకే బిడ్డకి ఇవ్వడం జరిగింది. అదే చంద్రబాబు నాయుడు పాలనలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి బాబుకే దక్కిందన్నారు. అనంతరం ప్రజా పిర్యాదులను స్వీకరించి వాటి సమస్యలను పరిస్కరించే విధంగా అధికారులతో మాట్లాడి సంబంధిత అధికారులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయుకులు దేవాడి సుదాకర్, శంకరయ్య, శ్రీనివాసులు రెడ్డి, హేమ భూషణం, గురవయ్య, సాయిరెడ్డి, సతీష్, గిరిరెడ్డి, మాధవయ్య, నాయుకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





# వాకాడు ఏఎంసి డైరెక్టర్లుగా చిట్టమూరు నాయకుల ఎంపిక

## మారంరెడ్డి, దొడ్డగ, చల్లా స్వాతిల ఎంపికపై హర్షం







**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లుగా చిట్టమూరు మండలానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు ముగ్గురు ఎంపికైనట్లు మంగళవారం అధికారికంగా ప్రకటించారు. తిరుపతి పార్లమెంటరీ రైతు అధికారప్రతినిధి, మండలంలోని మన్నెమాలకు చెందిన మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, బీసీ సెల్ చిట్టమూరు మండల అధ్యక్షులు, మొలకలపూడికి చెందిన దొడ్డగవెంకట రమణయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గునపాడుకు చెందిన చల్లా వెంకటేశ్వర్లు సతీమణి చల్లాస్వాతిలను వాకాడు ఏఎంసి డైరెక్టర్‌లుగా ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పటిష్టతకు, క్రియాశీలకంగా పని చేసిన నాయకులకు పదవి దక్కడంపై హర్షంవ్యక్తం చేసిన పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. తమపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్‌నాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి ఎంపికైన వారు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. పదవి మరింత బాధ్యత పెంచిందన్న వారు పార్టీ కోసం కట్టుబడి పని చేస్తామన్నారు. బీసీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ ఇద్దరు బీసీలకు ఏఎంసి డైరెక్టర్ల పదవులు కేటాయించడం, బిసి మహిళలకు ప్రాధాన్యం కల్పించడంపై బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణయ్య పార్టీకి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**జిల్లాలో పి-4 సర్వే కార్యక్రమంను వేగవంతం చేసి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించి ఆగస్టు 4 నాటికి లక్ష్యాన్ని చేరుకోవాలి.. జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కారవేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎన్.టి.ఆర్ ఆర్థిక భరోసా పెన్షన్లను సకాలంలో పెన్షనర్ల వద్దకు వెల్లి పంపిణీ చేయాలని, జిల్లాలో పి–4 సర్వే కార్యక్రమంను వేగవంతం చేసి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించి ఆగస్టు 4వతేది నాటికి లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్ అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, మండల అధికారులు తదితర అధికారులతో వర్చువల్‌గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ 4 సర్వే, పెన్షన్లు, డైలీ వేజ్ వర్కర్లకు కనీస వేతనాల నిర్ణయం నేలపట్టు ఎకో సెన్సిటివ్ జోన్ జోనల్ మాస్టర్‌ప్లాన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులుతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదనిలో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలన్నారు. డైలీ వేజ్ వర్కర్లకు 2025 –2026వ ఆర్థిక సంవత్సరానికి కనీస వేతనాలను స్కిల్డ్/ సెమిస్కిల్డ్ / అన్ స్కిల్డ్ కేటగిరిలో తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్/ మజ్దూర్ కార్మికులకు కనీస వేతనాల ఆమోదం స్థిరీకరణ కోసం జిల్లా కనీస వేతనాల కమిటీ సమావేశాన్ని నిర్వహించి రూరల్, మునిసిపాలిటి, కార్పోరేషన్ ప్రాంతాలలో పని చేస్తున్న రోజు వారి వేతనం పెంచిన కనీస రేట్లను 1.4.2025 నుండి ఈ క్రింది విధంగా నిర్ణయించారు. స్కిల్డ్/ సెమిస్కిల్డ్ /అన్‌స్కిల్డ్ రూరల్ పరిధిలో పనిచేస్తున్న అన్ స్కిల్డ్(నైపుణ్యం లేనివారు) వారికీ రూ.565, మునిసి పాలిటిలలో రూ.652, కార్పోరేషన్ ప్రాంతాలలో రూ.711లుగా నిర్ణయించడం, రూరల్ పరిధిలో పనిచేస్తున్న సెమిస్కిల్డ్(అర్ధనైపుణ్యం కలవారు) వారికీ రూ.593, మునిసిపాలిటిలలో రూ.685, కార్పోరే షన్ ప్రాంతాలలో రూ.748లుగా నిర్ణయించడం రూరల్ పరిధిలో పని చేస్తున్న స్కిల్డ్(నైపుణ్యం కలవారు) వారికీ రూ.624, మునిసిపాలి టిలలో రూ.719, కార్పోరేషన్ ప్రాంతాలలో రూ.786లుగా కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు నిర్ణయించడం జరిగిందని ఉప కార్మిక కమిషనర్ ఎన్. సురేష్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్ మాండ్, అటవీ శాఖ అధికారులు, డి.పి.ఓ సుశీల దేవి, డి.ఆర్.డి.ఏ పి.డి శోభన్‌బాబు, డ్వామా పిడి శ్రీనివాస రావు, డిఎంఅండ్ హెచ్‌ఓ బాలకృష్ణనాయక్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు. మునిసిపల్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్, సంఘీకసంక్షేమ సాధికారిత అధికారి విక్రంకుమార్ రెడ్డి, డిఈఓ రవికుమార్, ల్యాండ్ అండ్ సర్వ్ ఏడి అరుణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగల అరెస్టు



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ఈ మధ్యకాలంలో ఎక్కువగా ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువ జరుగుతున్న సందర్భంగా చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశాల మేరకు కుప్పం సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పార్థసారథి పర్యవేక్షణలో కుప్పంరూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ నేతృత్వంలో గుడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, రాళ్ళబుదుగురు రామకుప్పం ఎస్సైలు నరేష్, వెంకటమోహన్ వారి సిబ్బందితో కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేస్తుండగా ఎటువంటి పత్రాలు లేని వాహనాలను తీసుకొస్తున్న గుర్తుతెలియని కొంత మంది యువకులను పట్టుకుని విచారించగా ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసినట్టు విచారణలో తేలడంతో వారి వద్ద నుండి 18 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కుప్పం సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పార్థసారథి పత్రిక ముఖంగా తెలిపారు. ఆయన మాట్లాడుతూ అధిక రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఈ ముఠాలు గుంపులుగా విడిపోయి ద్విచక్ర వాహనాలను తస్కరించడం జరుగుతుందని. ఈ విధంగానే స్థానికం గా ఉన్న పీఈఎస్, కొన్ని ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగతనం చేశారన్నారు. ముఖ్యంగా ఈ దొంగతనాల్లో యువకులు ఎక్కువగా ఉండడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ముద్దాయిలు వివరాలు తెలుపుతూ ఆర్ అరుణ్ కుమార్, హరి, మణిగాండెన్, ఎస్ ముఖేష్, దినేష్ మీరందరూ కూడా డ్రైవర్ వృత్తిలో ఉన్నారని ఇందులో ఏం మోహన్ అనే వ్యక్తి గతంలో ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తుండేవాడని వ్యసనాలకు బానిసై గత నాలుగు నెలలుగా కుప్పం పరిసర ప్రాంతాల్లో వీరు దొంగతనాలకు అలవాటు పడ్డారని తెలిపారు. వీరు దొంగతనం చేసిన వాహనాలను కర్ణాటకలో ఎక్కడైనా అమ్ముకుందామని మోహన్ సహాయంతో వారి అత్త ఇల్లు అయినా కదిరి గోపనపల్లి గ్రామంలో ఒక షెడ్యూల్ దాచిఉంచారని వీరి వద్దనుండి దొంగలించబడిన మొత్తం మోటార్ సైకిల్ విలువ పది లక్షల వరకు ఉంటుందన్నారు.

**మోటార్ సైకిల్ వాడే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి...** కుప్పం సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పార్థసారథి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు వాడే ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండి వారి వాహనాలకు జిపిఎస్, తాళాలు సరిగా వేయడం, మనుషుల పర్యవేక్షణలో వాహనాలను భద్రపరచడం వంటి వాటిని వాహన యజమానులు చూసుకోవాలని, ముఖ్యంగా లాక్ చెక్ చేసుకుని స్మార్ట్‌లాక్స్, వీల్‌లాక్స్ వాహనాలకు అమర్చుకోవాలని డిఎస్పి పార్థసారథి కుప్పం ప్రజలకు తెలిపారు. దొంగలను పట్టుకుని మోటార్ సైకిల్ రికవరీలో పాల్గొన్న కుప్పం రూరల్ మరియు అర్బన్ సీఐలను గుడిపల్లి, రామకుప్పం, రాళ్ళబుదుగురు ఎస్ఐలను అదేవిధంగా వారి సిబ్బందిని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ అభినందిస్తూ వారికి నగదు ప్రోత్సాహాన్ని కుప్పం డి.ఎస్.పి పార్థసారథి చేతుల మీదుగా అందించారు.

# ఇళ్లల్లో చోరీలకు పాల్పడే నిందితుడు అరెస్ట్

## రూ.27లక్షల విలువ చేసే బంగారు నగలు స్వాధీనం



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో ఇళ్లల్లో చోరీలకు పాల్పడే నిందితుడు సునీల్‌ను శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.27లక్షలు విలువ చేసే బంగారు నగలతో పాటు మూడు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం తిరుపతి ఏఆర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వివరాలను వెల్లడించారు. నెల్లూరు జాఫర్‌సాహెబ్ కాల్వకట్ట పాత చెక్పోస్ట్ దగ్గర నివాసం ఉండే జానీ కుమారుడు 29 సంవత్సరాల సునీల్. ఇతడు గత కొద్ది సంవత్సరాలుగా నెల్లూరు తిరుపతి జిల్లాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతుండేవాడు. గతంలో ఇతనిపై 28 కేసులు నమోదయి జైలుకు వెళ్లి వచ్చాడు. నెల్లూరు టూటౌన్ పోలీస్ స్టేషన్లో సునీల్‌పై డెకరేట్ షీట్ ఓపెన్ కూడా ఉంది. సునీలు శ్రీకాళహస్తి వన్‌టౌన్ తొట్టంబేడు బుచ్చినాయుడు కండ్రిగ నాయుడుపేట గూడూరు పరిసర ప్రాంతాల్లో గత కొంత కాలంగా ఇళ్లకు తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతుండేవాడు.



ఈ కేసును డిఎస్పి నరసింహమూర్తి, శ్రీకాళహస్తి వన్టౌన్ సిఐ గోపి నేతృత్వంలో ప్రత్యేక టీము నిందితుడు సునీల్‌ను సోమవారం సాయంత్రం నెల్లూరు టౌన్ పెన్నానది బ్రిడ్జి దగ్గర జనార్ధన్‌రెడ్డి కాలనీ వెంకటేశ్వర ఉండగా అతని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 27 లక్షల విలువ చేసే 20048 గ్రాముల బంగారు నగలతో పాటు మూడు మోటార్ సైకిలను స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని అరెస్టు చేయడంలో శ్రీకాళహస్తి వన్టౌన్ సిఐ గోపితో పాటు తొట్టంబేడు ఎస్సై రామాంజనేయులు పోలీస్ సిబ్బంది ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. వారందరినీ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డుతో సత్కరించారు.

**దొంగతనాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా ఎస్పీ...** దొంగతనాలపై జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఇంటి యజమానులు బయట ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని చెప్పారు. అప్పుడు మీ ఇళ్లకు పోలీసుల ఆధ్వర్యంలో 24 గంటల పాటు సీసీ కెమెరాల నిఘా పరిరక్షణలో ఉంటుందని చెప్పారు అప్పుడు దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఎల్ హెచ్ ఎం ఎస్ పై మరింత అవగాహన కలిగి ఉన్నప్పుడే చోరీలు జరగకుండా కట్టడి చేసే అవకాశం ఉందన్నారు. ప్రజలు తమ వంతు సహకారాన్ని అందిస్తే దొంగతనాలను చాలావరకు నివారించవచ్చునని ఎస్పీ తెలిపారు. గత రెండు నెలల కాలంలో 75 మంది నిందితులను వివిధ రకాల కేసులలో అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుంచి కోటి పది లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో క్రైమ్ ఏఎస్పీ నాగభూషణం, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, ఎస్బిఐ సాదిక్ అలీ పాల్గొన్నారు.



# పోస్టర్ అడాప్షన్ గోడ పత్రికలు విడుదల

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఫోస్టర్ అడాప్షన్ గోడ పత్రికలు విడుదల చేశారు జిల్లా కాలెక్టర్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షిస్తూ వారికి ప్రేమ, సంరక్షణ, భద్రత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం 2023లో విడుదల చేసిన ఫోస్టర్ కేర్ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి అనాథ తల్లిదండ్రులు సంరక్షణలో లేని పిల్లల సంరక్షణకు ఒక విశ్వసనీయమైన ప్రత్యామ్నాయ సంరక్షణ విధానంగా ఫోస్టర్ కేర్ (అడాప్షన్) వ్యవస్థను బలోపేతం చేయాలని ఉద్దేశించిందన్నారు. ఈ మార్గదర్శకాల్లో తాత్కాలిక సంరక్షణ, దీర్ఘకాలిక సంరక్షణ, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తగిన రీతిలో సంరక్షణ కల్పించేందుకు సరైన విధానాలు వివరించబడ్డాయన్నారు. ఫోస్టర్‌కేర్ ద్వారా పిల్లలు సమాజంలో సజీవంగా, మానవీయ విలువలతో పెరిగే అవకాశం కలుగుతుంది. వారు సాధారణ కుటుంబ వాతావరణంలో జీవిస్తూ, విద్య, ఆరోగ్య పరిరక్షణ, మానసిక సహాయ సేవలు పొందే హక్కును పొందుతారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫోస్టర్ కేర్ విధానాన్ని అమలు చేయడానికి చర్యలు వేగవంతం చేయబడ్డాయి. అనర్హ తల్లిదండ్రులు లేదా సంరక్షణలో లేని పిల్లలను గుర్తించి, అర్హులైన కుటుంబాల వద్ద తాత్కాలికంగా లేదా దీర్ఘకాలికంగా ఉంచే ప్రక్రియను చేపడుతున్నారు. శారిరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా ఆర్థికంగా సామర్థ్యంగా ఉన్న ఏ భారతీయ పౌరుడైన, అవివివాహితుడైన, వివాహితుడైన, వితంతువు అయినా లేదా విడాకులు తీసుకున్నా, ఫాస్టర్‌కేర్ తల్లిదండ్రులుగా ఉండటానికి దరఖాస్తు చేసుకోవచ్చును. 35సం. నుంచి 65సం. మధ్య వయస్సు గల వారు ఈ పోస్టర్ అడాప్షన్‌కి అర్హులు. సంరక్షణ రక్షణ అవసరమైన పిల్లలు, సాధారణంగా ఆరు సంవత్సరాలకంటే ఎక్కువ వయసు ఉన్న వారు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లేదా కమ్యూనిటీలో నివసిస్తున్నారు. తల్లిదండ్రుల సందర్శనలు లేని పిల్లలు లేదా అనర్హులైన సంరక్షకులు ఉన్న పిల్లలు ఇందుకు అర్హులు. ఫోస్టర్ కేర్ తీసుకునే తల్లిదండ్రులు నమోదు చేసుకోవడానికి వారు ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను పురించి సంబంధిత పాత్రలను అప్లోడ్ చేయాలి. ఒక సంవత్సరం కాలం ఫోస్టర్ కేర్ ఇవ్వడాన్ని స్వల్పకాలిక ఫోస్టర్ కేర్ అంటారు. ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం, పిల్లలకి 18 సంవత్సరాలు నిండే వరకు పోడిగించడాన్నీ దీర్ఘకాలిక ఫోస్టర్ కేర్ అంటారు. ఒక ఫోస్టర్ కేర్ కటుంభం, కనీసం 2 సంవత్సరాలు ఒక బిడ్డను పోషించిన తరువాత, ఆ బిడ్డ చట్టబద్ధంగా దత్తత తీసుకోవడానికి అర్హులు అయితే, ఆ బిడ్డను చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుంది. ఒక ఫోస్టర్ కేర్ కుటుంభం తమ ఫోస్టర్ కేర్ బిడ్డను ఎప్పుడు ఫోస్టర్ దత్తతకు తీసుకోవచ్చును. కనీసం 2సంవత్సరాల పాటు ఒకే బిడ్డను పెంచిన తరువాత, ఆ బిడ్డ చట్టబద్ధంగా దత్తత తీసుకోవడానికి అర్హత ఉండి, కుటుంబం, బిడ్డ ఇద్దరి ఆమోదంతో ఫోస్టర్ కేర్ తీసుకొనవచ్చును.

# పరశురామేశ్వర స్వామి సేవలో మంత్రి కందుల దుర్గేష్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిమల్లం ఆనందవల్లి సమేత పరశురామేశ్వరస్వామిని టూరిజంశాఖ మంత్రి కందుల దుర్గేష్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయమర్యాదలతో ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి స్వాగతం పలికి, స్వామి వారి విశిష్టతను తెలియజేసి, స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం స్వామి వారి కండువాతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు, ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# చిత్తూరు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

## కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణ ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తామని కలెక్టర్ సుమిత్‌కుమార్, నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పెర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పట్టణం 18వ డివిజన్ పరిధిలో పివికేఎన్ అటవీ మార్గంలో ఏర్పాటు చేసిన బిటి రోడ్డును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌తో కలసి లాంచనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు నగర పరిధిలో చాలా కాలంగా పూర్తి కాని పివికేఎన్ అటవీ మార్గం రోడ్డును సుమారు రూ.4కోట్లతో పూర్తి చేశామన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో నగరంలో ట్రాఫిక్ సమస్య కొంత మేర తీరుతుందన్నారు. ఇదేవిధంగా ట్రాఫిక్ సమస్య తీర్చడానికి కట్టమంచి బైపాస్ రోడ్డు నిర్మాణంకు సంబంధించి చిత్తూరు నగరపాలక సంస్థ నుంచి నిధిలు త్వరలో సమకూర్చి మరో 10రోజుల్లో విడతల వారీగా మరమ్మత్తు పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. చిత్తూరు పట్టణ ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా నగరంలో మౌలిక వసతులు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని, అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల ఏర్పాటు చేస్తామన్నారు. పివికేఎన్ అటవీ మార్గంలో గతంలో రోడ్డు మార్గంలో ప్రమాదవశాత్తు మరణించిన చిన్నారి జయనిరాష్ పేరును పివికేఎన్ అడవి మార్గంకు పెట్టామన్నారు. చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుగా ఉండడంతో జాతీయ రహదారులు అనుసంధానం కావడం ద్వారా ప్రమాదాలు అధికశాతం జరుగుతున్నాయని ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు



చేస్తున్నదని, సర్వాంగ సుందరంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పివికఎన్ మార్గం బీటి రోడ్డు పూర్తి చేయడంతో పాటు కట్టమంచి- సాంబయ్య కండ్రిగ బైపాస్ రోడ్డు మరమ్మత్తు పనులను మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి జిల్లా కలెక్టర్ అనుమతులతో మూడు విడతల్లో చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత 30సంవత్సరాల నుండి చిత్తూరు పట్టణానికి రోడ్లు, డ్రైనేజీ, వ్యవస్థలు రోడ్డు వెడల్పు వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో జరగలేదని, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో చిత్తూరు పట్టణాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో హై రోడ్డు కట్టమంచి, ఇరువారం దర్గా సర్కిల్, ఠాణా చెక్ పోస్ట్ గాంధీ విగ్రహం వరకు గల రోడ్లు వెడల్పు పనులు చెప్పడం జరుగుతుందని, నగర ప్రజలు జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ అముద, చూడా చైర్మన్ కటారి హేమలత, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## విప్ డా. థామస్‌ను సన్మానించిన కాపు సంఘం అధ్యక్షులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ ను కాపు సంఘం అధ్యక్షులు ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్వేటినగరం మండలాన్ని దత్తత తీసుకొని మండ మండలాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. కార్వేటి నగరంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఈశ్వర్, కుమార్, నటరాజ్, నరసింహులు, గిరిబాబు, మాజీ ఉపాధ్యక్షులు రవికుమార్, గోవిందస్వామి, బిజెపి నాయకుడు రామ్ శట్టి రాజశేఖర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 6న జాబ్ మేళా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సుభారాం డిగ్రీ కళాశాల నందు ఆగస్టు ఆరవ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు ఈ జాబ్ మేళాలో 11 కంపెనీలు పాల్గొంటారని 10వ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ డిగ్రీ బీటెక్ బి ఫార్మసీ ఎంబీఏ ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికి 13 వేల రూపాయలు నుండి 30 వేల వరకు జీతం ఉంటుందని అభ్యర్థుల వయసు 18 సంవత్సరాల నుండి 33 సంవత్సరాల లోపు ఉండాలి అన్నారు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సచివాలయం ఉద్యోగులకు సన్మానం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణపల్లి సచివాలయంలో పనిచేస్తున్న నలుగురు సచివాలయం ఉద్యోగులు బదిలీ కావడంతో వారిని ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ యువరాజ్, వెటర్నరీ అసిస్టెంట్ జరీనా, సచివాలయం సర్వేయర్ అఖిల, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్ లను వైస్ ఎంపీపీ బట్టే రమణ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ శిరీష చాణిక్య ప్రతాప్ లు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ పురుషోత్తం, విఆర్ఓ ధన శేఖర్, మండల వైసిపి బీసీ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైష్ణవి దేవి ఆలయంలో నాగ పంచమి పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయం నాగ పంచమి సందర్భంగా వైష్ణవి దేవి , అభయాంజనేయ స్వామి, నాగభైరవ స్వాములకు ఉదయమే పంచామృత అభిషేకాలు అనంతరం విశేషంగా కుజదోష పరిహారాలు జరిగాయి. ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారిని రంగు రంగు పూలతో అలంకరించారు. చౌడేపల్లి, పుంగనూరు, పలమనేరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కందుల దుర్గేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన అంజూరు చక్రధర్



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ టూరిజం సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ నీ, ఈరోజు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ తిరుమల లోని రాధేయం అతిథి గృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి, శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## శ్రీకళ్యాణవీరభద్రస్వామి ఆలయ రాజగోపురానికి రేపటి నుంచి మహాకుంభాభిషేకం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీకళ్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన రాజగోపురానికి జూలై 30 తేదీ నుంచి మూడు రోజులు పాటు మహా కుంభాభిషేక వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహాకుంభాభిషేక వేడుకల్లో భాగంగా జూలై 30 తేదీన ఉదయం 6 గంటలకు స్వస్తి వాచనం,సూర్యపూజ, గోపూజ,వాస్తుపూజ,హెూమం సాయంత్రం నాలుగు గంటలకు అనుజ్ఞ గణపతిపూజ,ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ట,ధ్వజారోహణం,మహాదీపారాధన, కలశాల స్థాపన ప్రతిష్ట,అంకురార్పణం,మొదటి కాల యాగశాల పూజ,మహాదీపారాధన జరగనుంది.నిర్మాణానికి 2015లో శ్రీకారం చుట్టారు.దాతల ఆర్థిక చేయూతతో నిర్మాణాన్ని దసలవారీగా చేపట్టి దాదాపు పదేండ్లలో పూర్తి చేయడం జరిగింది.శ్రీకళ్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో సుమారు 45 లక్షల రూపాయలు వ్యయంతో రాజగోపురాన్ని నిర్మించినట్టు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.రాజగోపుర కుంభాభిషేక మహెూత్సవాల్లో భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త రవికుమార్ కోరారు.

## పగడాల ప్రవీణ్ జన్మదిన వేడుకలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** టిడిపి నాయకుడు పగడాల ప్రవీణ్ జన్మదిన వేడుకలను బెంగళూరులో అత్యంత వైభవంగా చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ ఆది కేశవులు నాయుడు మనవరాలు చైతన్య ఆధ్వర్యంలో ప్రవీణ్ చేతుల మీదుగా కేక్ కట్ చేసే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తన స్నేహితుల మధ్య జన్మదిన వేడుకలు జరుపు కోవడం చాలా సంతోషదాయకమన్నారు.

# సీఎం చంద్రబాబు సూపర్ 6 పథకాలను అమలు చేస్తున్నారు

### - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరి పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా చేపట్టారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డా. నెలవల విజయ శ్రీ. మంగళ వారం మండల ఫరిధిలోని దామానెల్లూరు పంచాయితీ లో సుపరి పరిపాలన కార్య క్రమానికి విచ్చే సిన ఎమ్మెల్యే విజయశ్రీ దంపతులకు పంచాయితీకి చెందిన ప్రముఖ జెమిని గ్రూపు సిఇఓ పుట్టు రమణ మూర్తి పుట్టు విజయ కుమార్ గజమాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటి కి వెల్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కర పత్రాలను అందిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం దేగ వారి కండ్రిగ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చి న హామీలు సూపర్ 6 పథకాలను అమలు చేస్తూ ఇటు సంక్షేమ ము . అటు అభివృద్ధి చేస్తూ పరిపాలన సాగిస్తు న్నారిని అన్నారు. గత వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పులు చేసి పోయిన సంగతి తెలిసిందే అన్నారు. కూటమి అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజాసంక్షేమమే ప్రభుత్వలక్ష్యం గా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. గత పాలనలో అమ్మ ఒడి పేరుతో ఒకే ఒక బిడ్డ కి ఇవ్వడం జరిగింది. అదే చంద్ర బాబా నాయుడు పాలనలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి బాబుకే దక్కిందన్నారు. అనంతరం ప్రజా పిర్యాదులను స్వీకరించి వాటి సమస్యలను పరిస్కరించే విధంగా అధికారులతో మాట్లాడి సంబందిత అధికారులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయుకులు దేవాడి సుదాకర్ కొక్కు శంకరయ్య, శ్రీనివాసులు రెడ్డి, హేమ భూషణం, గురవయ్య, సాయి రెడ్డి, సతీష్, గిరి రెడ్డి, మాధవయ్య, నాయుకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నిసార్ శాటిలైట్ ప్రయోగం విజయ వంతం కావాలి



**తడ, మేజర్‌న్యూస్:** జూలై 30వ తేదీ సాయంత్రం 5 గంటల 40 నిమిషాలకు జరిగే నిసార్ ఉపగ్రహ నమూనాను మంగళవారం అండగుండాల మోడల్ స్కూల్ విద్యార్థులు తయారు చేశారు. ఇస్రో కేంద్రంగా నేడు జరగబోయే ఈ ప్రయోగంలో ఘన విజయం సాధించాలని కోరుకుంటూ పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకంలో ఐదవ తరగతి విద్యార్థులు అందరూ ఈ నమూనా తయారు చేశారు నిసార్ ప్రయోగం వల్ల భూమికి పర్యావరణానికి మేలు గూర్చి పర్యావరణ పరిరక్షణకు రాబోయే ముప్పులు గుర్తించే విధంగా ఈ సాటిలైట్ రూపొందించడం గర్వకారణం అని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు ఉస్మాన్ బాషా,మంజు భార్గవి,హెడ్ మాస్టర్ రఘు రామయ్య ఉన్నారు.

## ముక్కంటి సేవలో ఇస్రో చైర్మన్



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఇస్రో చైర్మన్ నారాయణ మంగళ వారం జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. బుధ వారం శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి ఉపగ్రహాన్ని ప్రయోగించినున్న నేపద్యంలో ముందుగా శ్రీకాళహస్తి ఆలయంలోని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో వేదపండితుల ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని సౌమ్యమవాలను కోరుకున్నట్లు విశ్వ చైర్మన్ నారాయణ తెలిపారు.

## .శ్రీవారికి దర్శించుకున్న ఏపీ మంత్రి కందుల దుర్గేష్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు .దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించారు. దర్శనం అనం తరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ సింగపూర్ లో ఏపీ బ్రాండ్ ను పెంచే ప్రయత్నం చేస్తున్న సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం కావాలి. వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినింది.ఇతర రాష్ట్రాల నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు భయపడ్డారు. పారిశ్రామిక వేత్తలు రాష్ట్ర అభివృద్ధికి తోత్పడుతాం అంటే పూర్తిగా మద్దతు ఇస్తాం అనే ప్రయాణం సీఎం చేస్తున్నారు.2 తేదీ గండికోటను కేంద్ర నిధులతో పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం.ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. వెల్నెస్ టూరిజం, అడ్వెంచర్స్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్ టూరిజం ఏర్పాటు చేసి రాయలసీమ అభివృద్ధికి కృషి.

## ఎస్వీయు రెక్టార్ పదవిని దళితులకు కేటాయించాలి : విద్యార్థి సంఘాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ పదవిని దళిత సామాజిక వర్గానికి కేటాయించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత మూడు ఏళ్లగా అత్యంత కీలకమైన రెక్టార్ పోస్టు భర్తీకి నోచుకోలేదని, దీని ద్వారా యూనివర్సిటీలో అకాడమిక్ అంశాలన్నీ అఘమ్య గోచరంగా మారాయని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఇన్చార్జి విసి అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడును కలసి వినతి పత్రం అందజేశారు. భారతీయ దళిత సేన విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు సుధాకర్ మాదిగా మాట్లాడుతూ రెక్టార్ పదవి తక్షణమే దళితులకు కేటాయించి యూనివర్సిటీలో దళితులు కూడా అవకాశం కల్పించాలని కోరారు. బీసీ విద్యార్థి సంఘం సంక్షేమ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ మాట్లాడుతూ యూనివర్సిటీలో రెక్టార్ పదవిని భర్తీ చేయకపోవడం వలన దళిత సామాజిక వర్గంలో తీవ్రమైన నిరాశ మిగిల్చిందన్నారు. రెక్టార్ పదవి భర్తీ చేసినట్లయితే యూనివర్సిటీ పనులు కూడా అధికారులు అందరూ కూడా సమతుల్యతతో ముందుకు తీసుకెళ్తూ యూనివర్సిటీకి మంచి పేరు రాగలుగుతారని కో రారు. వినతి ఇచ్చిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెడి ప్రసాద్, ప్రభు, నరేష్ ఉన్నారు.

## భద్రత లేని విద్య మా పిల్లలకు వద్దు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేయం పురం పంచాయతీ పరిధిలో ఉన్న గొల్ల కండిగ లోని పాఠశాల విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. పాఠశాలలో సుమారు 15 నుంచి 20 మంది విద్యార్థులు హాజరైనందుకు సిద్ధంగా ఉన్నారని అయితే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో కొన్ని మార్పులు చేసి మాడ్రన్ స్కూల్ అనే పేరుతో తమ పిల్లలను ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న కేఎం పురం పాఠశాలలో చేర్పించాలని ఇబ్బందులకు గురి చేస్తూ గొల్ల కండ్రిగలో ఉన్న పాఠశాలను మూసివేసే ప్రక్రియను చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద నిరసన తెలియజేస్తూ ప్రస్తుత కాలంలో మందుబాబులు ఎక్కువయ్యారని పసి పిల్లలపై లైంగిక దాడులు (అఘాయిత్యాలు) జరిగాయంటూ వివిధ మాధ్యమాలలో చూస్తున్నామని అన్ని విషయాలు తెలిసి మా పిల్లలను అంతదూరం ఎలా పంపి చదివించుకుంటామని భద్రతలేని చదువు మాకొద్దు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలపై కూటమి ప్రభుత్వం ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మా పాఠశాలనే కేటాయించి విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాల ముందు విద్యార్థులు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో ఆలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో అమెరికన్ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని వైస్ ప్రిన్సిపాల్ డి పరమేశ్వర తెలిపారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు కళాశాలలోని అధ్యాపక బృందానికి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 200 మంది విద్యార్థులు పాల్గొని కంటి పరీక్షల్లో చేయించుకున్నారు. ఆర్ట్స్ కళాశాల ఆలుమ్ని అసోసియేషన్, అమెరికన్ ఐ హాస్పిటల్ బృందానికి అధ్యాపక బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే విజయకుమార్, డాక్టర్ కే కోటేశ్వరయ్య, డాక్టర్ జగదీష్ కుమార్, డాక్టర్ ఎం మాదన్న, డాక్టర్ పి శివకుమార్, బి.సులోచన రాణి, డా.కే.వెంకటేష్, డా. టి ఎల్.నరసింహారెడ్డి, డా ఎం.వాసుదేవా రెడ్డి, కే.భాస్కరన్, పి. హరీష్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్లా బాబుపై అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేసిన వారిని అరెస్టు చేయాలి

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పై ఫేస్‌బుక్‌లో అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ పెట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్లో సీ.ఐ సుబ్బారాయుడుకు ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో సివిరెడ్డి గిరిబాబు శ్రీకాంత్ సయ్యద్ సుహేల్ బాషా ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మొండి బకాయిలు వసువులు చేయండి

**- ఎస్ ఈ ఇస్మాయిల్ అహ్మద్**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో విద్యుత్ మొండి బకాయిలను వసువులు చేయలని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని చిత్తూరు విద్యుత్ శాఖ ఎస్ ఈ ఇస్మాయిల్ అహ్మద్ అన్నారు. మంగళవారం పెనుమూరు విద్యుత్ కార్యాలయాన్ని అని ఆకస్మికంగా సందర్శించారు, మండలం లోని బకాయిలు, వసువుళ్ళ పైన, విద్యుత్ సరఫరా పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని గ్రామల వారీగా బకాయిల వివరాలు, వసువుళ్లను పరిశీలించారు.ఎస్ సి, ఎస్ టి 200 యూనిట్స్ దాటి విద్యుత్ వాడినవరి సర్వీసెస్ ను పరిశీలించి ప్రభుత్వ సబ్సిడీ దాటి వాడిన వారినుంచి బకాయిలు వసువులు చేయలని, వ్యవసాయ సర్వీస్ లబకాయిలను వసువులు చేయలన్నారు. గృహవినియోగ బకాయిలను ఎప్పటికప్పుడు వసువులు చేయలన్నారు. వినియోగదారులకు నిరంతరాయం గా విద్యుత్ సరఫరా చేయలన్నారు. ఈ కార్యక్రమంలో జేడీ నెల్లూరు ఏడిఈ శేషాద్రి రెడ్డి, పెనుమూరు ఏఈ తులసీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. ఆదమరిస్తే అంతే సంగతులు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణిలో గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉంది. ప్రతిరోజు విద్యార్థులు ట్రాన్స్ఫార్మర్ సమీపంలో వచ్చి వెళుతూ ఉంటారు. దీంతో విద్యార్థులు విద్యుత్ ప్రమాదం బారిన పడి అవకాశం ఉంది. కానీ పెద్దపంజాణి విద్యుత్ శాఖ అధికారులు పాఠశాల ప్రహరీ గోడకు అనుకుని ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నిర్లక్ష్యంతో కంచె కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో ఏ సమయానికి ఏమి జరుగునో అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు పెద్దపంజాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడకు అనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచే ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## నిత్యం పారిశుద్ధ్యపు నిర్వహణ చర్యలు చేపట్టాలి-డిపిఓ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం వెదురుకుప్పం మండలం పచ్చి కాపలలో ఐవిఆర్ఎస్ కింద జరుగుతున్న చెత్త సేకరణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ పారిశుద్ధ నిర్వహణ కార్యదర్శులదే అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపట్టకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.. అనంతరం వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం గొడుగు చింత పంచాయతీలో జరుగుతున్న ఎస్ డబ్ల్యూ పిసి పనితీరు, ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, నరేష్, ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ శ్రామికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## అనధికార లే- అవుట్లు,ప్లాట్ల యజమానులకు లే-అవుట్ రెగ్యులరైజేషన్ పై అవగాహన

**- లే అవుట్ల అనుమతికి నిబంధనలు పాటించాలి**
**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** అనధికార లే- అవుట్లు యజమానులకు ,ప్లాట్ల యజమానులకు లే-అవుట్ రెగ్యులరైజేషన్ పై కుప్పం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జీ.ఎం.ఎస్ నెం:134 ఎం.ఎ యూ.డీ డిపార్ట్మెంట్ జులై 26 - 2025 ద్వారా అక్రమ లే-అవుట్ యందు ప్లాటును క్రమబద్ధీకరించుకొనుటకు ఎల్.ఆర్.ఎస్ స్కీము ప్రవేశ పెట్టియున్నారు అని పేర్కొన్నారు.ఈ దరఖాస్తు చేసుకోవడానికి అర్హతలు(1.) తేది 30-06-2025 లోపు రిజిస్ట్రేషన్ పొందినటువంటి ప్లాటు..(2.) ఎల్.ఆర్. ఎస్ స్కీమ్ ప్రారంభం తేది 26-07-2025 నుండి 90 రోజులలో ప్లాటు యజమానుదారులు ఆన్లైన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొనవలెను. (3.)ఎంతో కాలం నుండి పరిష్కారం పొందని ప్లాటులను క్రమబద్ధీకరించుకొనుటకు ఇది సువర్ణ అవకాశమని తెలిపారు. పై విధంగా చేసుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. భవన నిర్మాణ అనుమతులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా సులభతరం చేయబడతాయి అని,మౌళిక వసతులైన సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రెయిన్స్, వీధి దీపాలను పురపాలక సంఘద్వారా సమకూర్చబడుతాయి. అని తెలిపారు.అనధికార లే-అవుట్ నందు క్రయ విక్రయ చేసుకున్న ప్లాటులను ఈ పథకము నందు క్రమబద్ధీకరించుకొంటే సదరు ప్లాటులకు బ్యాంకువారి నుండి సులభ ఋణ సదుపాయం చేకూరుతుంది అని కావునా కుప్పం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మురళీ కృష్ణ, కౌన్సిలర్ జాకీర్ అహ్మద్, లేఅవుట్ల యజమానులు పాల్గొన్నారు.

## వృద్ధుడు కనబడలేదని పోలీసులకు ఫిర్యాదు



**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని శాంతినగర్ లో నివాసము టున్న తన తండ్రికనపడటం లేదని వారి కుమార్తె రేఖ రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామన్నారు హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ కథనం మేరుపు శాంతినగర్ కు చెందిన లేట్ రెడ్డప్ప రెడ్డి కుమారుడు చెంగారెడ్డి(75) మంగళవారం మధ్యాహ్నం నుండి కనబడుటలేదని ఈ మేరకు పుంగనూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామన్నారు.

## ఎస్వీ జూలో ఘనంగా అంతర్జాతీయ పులి దినోత్సవం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** మంగళవారం అంతర్జాతీయ పులి దినోత్సవాన్ని పురస్కరిం చుకొని స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల నందు వివిధ కార్యక్రమాలను క్యూరేటర్ సి.సెల్వం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా తిరుపతి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు గికల్ పార్క్ బృందం పులుల సంరక్షణ,వాటి అవసరంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పుణ్యప్రాణుల రక్షణ, పులుల జీవవైవిధ్యం పై ప్రభావం మరియు వాటి నివాస స్థలాలను కాపాడే అవసరం గురించి విపులంగా విసిదీకరించారు.విద్యార్థులతో పరస్పర చర్చలు విజువల్ ప్రజెంటేషన్లో నిర్వహించడంతో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం జూ పార్క్ విద్యా విభాగం చేపట్టిన వన్యప్రాణి సంరక్షణ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించడం జరిగింది.



## చెరువులో మృతదేహం లభ్యం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని రావిపాడు చెరువులో మంగళవారం మృత దేహం లభ్యమైందని రావిపాడు గ్రామానికి చెందిన వెంకట కృష్ణయ్య (55) గా గుర్తించామని ఓజిలి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఓజిలి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రావిపాడు గ్రామానికి చెందిన వెంకట కృష్ణయ్య మంగళవారం పొలం పనుల నిమిత్తం పొలానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడని రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో స్నేహితులు, బంధువుల ఇళ్లల్లో వెతికారని అయినా ఆచూకీ దొరకలేదని తెలియజేశారు. మంగళవారం ఉదయం రావిగుంటపాడు చెరువులో ఒక మృతదేహం ఉందని అదే గ్రామానికి చెందిన హరిబాబు అనే వ్యక్తి చెరువులో మృతదేహం తేలి ఉండటాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులకు తెలియజేయగా కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.మృతుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.



## భార్య అక్రమ సంబంధంతో భర్త ఆత్మహత్య

**- నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపించిన పోలీసులు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** భార్య అక్రమ సంబంధంతో భర్త ఆత్మహత్య చేసుకొన్న ఘటన జులై 26 న కుప్పం మండలం వేపూరు మిట్టపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు జూలై - 25 వ తేదీ మధ్యా హ్నం సుమారు 3.15 గంటలు నుండి 4.00 గంటల మధ్య వేపూరు మిట్టపల్లి గ్రామములో నివాసం ఉంటున్న కుపేంద్ర భార్య కె.భార్గవి అదే గ్రామానికి చెందిన వ్యక్తి షేక్ మునీర్ తో అక్రమసంబంధం పెట్టుకొన్న విషయం తెలుసుకున్న భార్గవి భర్త అయిన కుపేంద్ర గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ చేసినప్పుడు పెద్దమఘల సమక్షంలో వారిద్దరిని మందలించినారు అని తెలిపారు. అయినా కానీ వారు తమ ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకుండా ఇద్దరు కలిసి కుపేంద్రను అవమానించడం వల్ల సదరు మహిళ ( భార్గవి) భర్త కుపేంద్ర జీవితం పైన విరక్తి చెంది, ఆత్మాభిమానం దెబ్బతిని తీవ్ర మనస్తాపానికి గురై జులై - 26 వ తేదీ తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ ఫిర్యాదు పైన కుప్పం అర్బన్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి జులై 29 వ తేది మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడమైనది అని వారు తెలిపారు.

## ఏనుగుల దాడిలో మరణించిన రామకృష్ణ రాజు కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు

**సోమల/పుంగనూరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని సోమల మండలం ఆవులపల్లి పంచాయతీ కొత్తూరులో గత రెండు రోజులు ముందు ఏనుగుల దాడిలో మరణించిన రామకృష్ణ కుటుంబాన్ని సోమల మండల జనసేన నాయకులు మంగళవారం పరామర్శించి వారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని సంఘటన జరిగిన వెంటనే డిప్యూటీ సీఎం ఫారెస్ట్ మినిస్టర్ అయినా పవన్ కళ్యాణ్ ఏనుగులదాడి జరిగినా 24 గంటల లోపలే మరణించిన వారికుటుంబానికి10లక్షల రూపాయలను ఫారెస్ట్ అధికారుల ద్వారా చెక్కురూపంలో అందించారన్నారు వారికి జనసేన సోమల మండలం నాయకుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షులు నాగభూషణం సూరిశెట్టి రామకృష్ణ సిమెంట్ ప్రసాద్ కోలమోహన రఘు మురళి విజయ్ కుమార్ ప్రభు మణి చంగల్ రాయులు వినోద్ అభి షబ్బీర్ భాష సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారికి బంగారు శంఖు, చక్రాల విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్:** చెన్నైకు చెందిన సుదర్శన్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళవారం సుమారు రూ. 2.40 కోట్లు విలువైన దాదాపు రెండున్నర కేజీల బంగారు శంఖు, చక్రాలను విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరికి శంఖు, చక్రాలను అందజేశారు.



## క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- త్వరలోనే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన
- ఏపీ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నాటి నుంచి నేటి వరకు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని, ఆయన నేతృత్వంలో క్రీడల బలోపే తానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో చిత్తూరు డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజులు పాటు జరుగునున్న ఏపీ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025(సీనియర్ మెన్ అండ్ ఉమెన్) పోటీలను మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో కలిసి మంగళ వారం ఆయన ప్రారంభించారు. తొలు త పలు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకా రులను పరిచయం చేసుకుని వారితో బ్యాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో క్రీడాకారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సీఎం చంద్రబాబునాయుడు మొదటి నుంచి క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. త్వరలోనే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని వివరించారు. టీటీడీ, శాప్ నిధులతో ఆనాడే శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సును నిర్మించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ క్రీడాసదుపాయాల కల్పనకు సీఎం కృషి చేస్తున్నారని, అత్యుత్తమ క్రీడా విధానాలను రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ ఏపీలో క్రీడాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లు అపారమైన కృషి చేస్తున్నారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడాసదుపాయాలు, క్రీడా ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా క్రీడాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని వెల్లడించారు. ఈకార్యక్రమంలో డీఎస్డీఓ శశి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



### నాగ పంచమి శుక్ల పంచమి
## దేవతామూర్తులకు అభిషేకం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సదాశివేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో వల్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్యస్వామి మూలవర్లకును అదేవిధంగా ఏక నాగు జంట నాగు పంచనాగు దేవత మూలవర్లకు పాలు పెరుగు తేనె సుగంధ ద్రవ్యములతో అభిషేకం నిర్వహించి వైభవంగా అలంకరణ కార్యక్రమం వైభవంగా జరిగేది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్, ప్రసాద్‌రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయులు యాదవ్, కృష్ణ స్వామి రాజు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## తిరుమలలో ఘనంగా గరుడ పంచమి



**తిరుమల మేజర్ న్యూస్,** గరుడపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు తమ ఇష్టవాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది. శ్రీవారి వాహనాల్లోను, సేవకుల్లోను అగ్రగణ్యుడు గరుడుడు. ప్రతి ఏడాదీ గరుడ పంచమిని శుక్ల పక్షం ఐదవ రోజు ఘనంగా నిర్వహిస్తారు. గరుడ వాహనసేవలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

### అమ్మా శ్రీ.చెంగాళ్ళమ్మ.. నిసార్ ప్రయోగం
## విజయవంతం చేయమ్మా..

- ఆలయంలో ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్, ప్రత్యేక పూజలు...

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో కాలంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరి అమ్మ వారిని దర్శించుకునేందుకు మంగళవారం ఇస్రో ఛైర్మన్ దంపతులు ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ సాంప్రదాయ పద్ధతిలో ఆలయ సహాయ కమీషనర్ లక్ష్మీ ప్రసన్న మాజీ చెంగాళ్ళమ్మ ట్రస్టు బోర్డు మెంబరు ఆకుతోట రమేష్, వేద పండితులు, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మణి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్. నారాయణన్ మాట్లాడుతూ శ్రీ హరి కోట రాకెట్ కేంద్రం నుంచి రాకెట్. ప్రయోగానికి ముందు శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరీని దర్శించుకోవడం ఆనాటి నుండి నేటి వరకు కొనసాగుతుందని అన్నారు. నాసా తో కలిసి రూపొంంచిన నిసార్, ఉప గ్రహం ప్రయోగం విజయ వంతం కావాలని మొక్కుకున్నారు. నేడు సాయంత్రం 5. గం 40 నిమిషాలకు ప్రయోగనుంచ నున్న జి యస్. ఎల్ వి.బిఎఫ్. 16. ద్వారా నిసార్ను కక్ష లోకి పంపనున్నారు. ఛైర్మన్‌తో పాటు విక్రమ్ సారాబాయ్ డైరెక్టర్ ఉన్ని క్రిష్ణన్, ఇస్రో శాస్త్రవేత్తలు, షార్ డైరెక్టర్ గోపి క్రిష్ణ,తదితరులు పాల్గోన్నారు.



## ఆటో మ్యుటేషన్‌తో ఆస్తి మార్పు సులభతరం

బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా ఉన్నాం.. కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం అవుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలో ఏదైనా ఆస్తులు కొనుగోలు చేసిన తరువాత వారి పేర్లపై మార్చుకునేందుకు ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వం నూతన విధానం తీసుకు వచ్చినదని అన్నారు. ఈ విధానం వలన స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత ఆస్తి వివరాలు, పన్నుల నమోదు ఆస్తి పన్నుల్లో ఆటోమేటిక్‌గా మారుతాయని అన్నారు. ఈ విధానాన్ని ఆగస్టు 1 వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో మ్యుటేషన్ చేసేందుకు సమయం పడుతుందని ఈ విధానం ద్వారా త్వరగా పూర్తి అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అయిన పి4 పథకాన్ని విజయవంతంగా నిర్వహించనున్నామని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. మార్గదర్శకులు కూడా ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని అన్నారు.

## మహిళా వర్సిటీతో సింగపూర్ సంస్థ ఎంఓయూ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సింగపూర్‌కు చెందిన సొసైటీ ఫర్ ఇన్నోవేషన్, ఇన్క్యూబేషన్ అండ్ ఇంట్రప్రెన్యూర్షిప్ గోవిన్ హెూల్డింగ్స్ సంస్థతో మంగళవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం హలో అంశాల మీద ఎంఓయు కుదుర్చుకున్నారు. ఈ మేరకు మహిళ వర్సిటీలో ఏర్పాటుచేసిన స్టార్టప్ వృద్ధి కోసం చట్టపరమైన ఆర్థిక నిర్మాణం" అంశంపై సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిన్ హెూల్డింగ్స్ వ్యవస్థాపకుడు గ్రూప్ సీఈఓ డాక్టర్ ఆనంద్ గోవిందలురి ఎస్పీఎంవీవీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తూ నూతన ఆవిష్కరణలను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేందుకు రెండు సంస్థల సహాయ సహకారాలు ఉపయోగపడతాయని విసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రాజని, ఎస్ఎస్ఐఐఈ-టీబీఐ సీఈఓ డాక్టర్ జె.సూర్య కుమార్ పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

# జిల్లా డ్వాక్రా సంఘాలు రాష్ట్రాని కె ఆదర్శం కావాలి : డిఆర్డిఏ పిడి శ్రీదేవి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా డ్వాక్రా సంఘాలు రాష్ట్రానికే ఆదర్శం కావాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరులో ని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ జిల్లా స్వయం సహాయక సంఘాల సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఈజీ మార్ట్ ల నిర్వహణలో జిల్లా రాష్ట్రానికే ఆదర్శ నిలిచిందని ఇదే తరహాలో అన్ని పథకాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకొని జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రగామగా నిలపాలన్నారు. ముఖ్యంగా రుణాల రికవరీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వెదురు, మునగ సాగుకు ప్రత్యేక రాయితీ సదుపాయం ఉందని ఈ అవకాశాన్ని సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మునగ పంట ఉత్పత్తుల కోసం ప్రత్యేక యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని , తద్వారా సంఘ సభ్యులు మునగ ఆకు తదితర ఉత్పత్తులను యూనిట్ వద్దకు సకాలంలో తీసుకొస్తే దానికి అనుగుణంగా ధరలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలకు డ్రోన్ కూడా రాయితీతో అందించడం జరుగుతుందని జిల్లాకు ఎనిమిది యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. చదువుకొని సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన ఉన్న సంఘ సభ్యులకు వీటిని సబ్సిడీతో అందించడం జరుగుతుందన్నారు. అరకు కాఫీ యూనిట్లు, కిచెన్ గార్డెన్ లు, కోళ్ల పెంపకం వంటియూనిట్లకు కూడా రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది చెప్పారు. ముఖ్యంగా పీఎం సూర్య ఘర్ పథకం పట్ల



ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామీణ మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకునే విధంగా కృషి చేయాలి అన్నారు. నెక్ వారి ఆర్థిక సాయంతో పేద మహిళలు రోడ్డు పక్కన చిన్న పాటి హొటల్ నిర్వహ ణ కోసం ఎగ్ మార్ట్‌లు జిల్లాకు 40 కేటాయించారని ప్రస్తుతానికి 10 యూనిట్లు జిల్లాకు వచ్చినట్లు చెప్పారు. ఈయూనిట్లను అత్యంత పేదరికంలో ఉన్నవారికి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వివరిం చారు. ముఖ్యంగా డ్వాక్రా సంఘ సభ్యులు పరిస్థితులకు అనుగుణంగా కొత్త తరహా వ్యాపార కార్యక్రమాలను ఎంచుకొని నిర్వహించాలని అప్పుడే కొంతవరకు ఆర్థికంగా బొలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలన్నీ మండల సమాఖ్యలో చర్చించి సంఘ సభ్యులను చైతన్య పరచాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రతి పథకంపై మండల సమాఖ్యలో చర్చ జరగాలన్నారు. అప్పుడే మంచి ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు రవికుమార్, సునీతా లక్ష్మి, ఏపీఎంలు సుబ్బారెడ్డి, మధు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎంయుపి పాఠశాలలో వాల్ చార్ట్స్ పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం 16 వ వార్డు మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ప్రియాంక గాంధీ సంఘటన్ స్టేట్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా పాఠశాలకు వాల్ చాట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తయ్య నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన చేతులు మీదుగా వాల్ చాట్‌ను పాఠశాల సూపర్వైజర్ చంద్రశేఖర్ యాదవ్‌కి అందజేశారు. అనంతరం ఆయన పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పిల్లలందరూ బాగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలలో ముందుండాలని అదేవిధంగా ప్రజాసేవలో తల్లిదండ్రులు సేవలో దేశభక్తిలో తాము ముందుండాలని ముఖ్యముగా ఉపాధ్యాయులను గౌరవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్. కరీముల్లా, సయ్యద్ జిలాని భాష, నాగురయ్య, శివయ్య, షేక్. నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ గ్రాడ్యుయేషన్ లో గూడూరు వాసి పట్టా



**గూడూరు, మేజర్‌న్యూస్** ఏఐ (కృత్రిమ మేధ)పై 60 రోజులు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ పోగ్రాంలో గూడూరుకి చెందిన సుధా చంద్రమౌళి టాపర్‌గా నిలిచారు. హైదరాబాద్ టి హబ్‌లో జరిగిన పట్టాలు ప్రదానోత్సవంలో ఏఐ పట్టా అందుకున్నట్లు సుధా చంద్రమౌళి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సుధా చంద్రమౌళి మాట్లాడుతూ ఏఐ ఎక్స్‌పర్ట్ సర్టిఫికెట్ అందుకోవడం సంతోషం గా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఏఐ టెక్నాలజీ చిన్నప్పటి నుంచి నేర్చుకోవాలని, భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని కోరారు. త్వరలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో ఏఐ తరగతులు జరిగేలా కృషి చేస్తామనన్నారు.

# గెస్ట్ లెక్చరర్లకు దరఖాస్తులు ఆహ్వానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్య ఖాళీగా ఉన్న ఎంఎల్‌టి కోర్సులు బోధించడానికి అధ్యాపకులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ గ్రాడ్యుమెంట్స్, లేక ఎంఎస్సీ మైక్రో బయాలజీ లో 50 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఆగస్టు 1న ఉదయం 10 గంటలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ తో ఇంటర్వ్యూ కు హాజరు కావాలని ఆమె తెలిపారు.

# పొన్నియమ్మన్ కోవెలలో ప్రత్యేక పూజలు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** శ్రావణమాసం, నాగపంచమి సందర్భంగా చిత్తూరు నగర ప్రజల ఇలవేల్పు మీనాక్షి అమ్మ కు శ్రీ పొన్నియమ్మన్ ఆలయంలో టీడీపీ నాయకులు మాజీ శాశన సభ్యులు సీ కే.బాబు సతీమణి డా.సీకే.లావణ్య బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి యోగా పోటీలలో ఆకాష్ విద్యార్థుల ప్రతిభ

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** జిల్లా స్థాయి యోగా పోటీలలో రొంపిచెర్ల కు చెందిన ఆకాష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల చైర్మన్ సంగీత తెలిపారు. 27వ తేదీ చిత్తూరులో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ఆకాష్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుంచి ఐదు మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. అందులో టి.గ్రీష్మితా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆగస్టులో జరగబోయే రాష్ట్రస్థాయి యోగా పోటీలకు గ్రీష్మితాఎంపిక అయిందని అన్నారు. యోగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థిని గ్రీష్మితా ను పాఠశాల యాజమా న్యం, ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమా న్యం ద్వారకా, రోజా, ప్రిన్సిపాల్ గీతా నాయక్, బీ డీ ఎం వినయ్ రాజన్, ఉపాధ్యా యులు ఇమ్రాన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ డ్రైవర్ ను మతం పేరుతో అవమానించడం అత్యంత బాధాకరం

## - రాష్ట్ర వైయస్సార్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా ఆత్మకూరు ఆర్టీసీ డిపో డ్రైవర్ శ్రీశైలానికి విధి నిమిత్తం వెళ్లినప్పుడు, ఆలయ గేటు వద్ద టోపి తీస్తేనే అనుమతి ఇస్తామని సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడం వివాదంగా మారింది. దీనికి వ్యతిరేకంగా స్పందించడంతో కానిస్టేబుల్ బస్సు ఆపాలని ఒత్తిడి తెచ్చాడు. ఈ వీడియో వైరల్ కావడంతో రాష్ట్ర వైయస్సార్ పార్టీ సంయుక్త కార్యదర్శి. షేక్ సిరాజ్ బాషా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే భేదం లేకుండా అన్నదమ్ములుగా కలిసి ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని ఈ కూటమి ప్రభుత్వం మరో యుపి చేయాలని చూస్తుంది పరోక్షంగా మైనారిటీలపై వివక్ష చూపిస్తుంది ఇది ముమ్మాటికి రాజ్యాంగ వ్యతిరేకమే దేవుళ్ళకే లేని కులం మతం సెక్యూరిటీ సిబ్బందికి అవసరమా దీని వెనుక మర్మం ఏంటి ఇంతకాలం లేని ఈ మతభేదం ఇవ్వాలే ఎందుకు వచ్చింది దీని వెనుక కుట్రదారులు ఎవరు, హిందూ ముస్లింలు మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నది ఎవరు, దీన్ని చిన్న విషయంగా భావించకుండా సిబిఐ ఎంక్వయిరీ వేసి ఈ విషయాన్ని నీకు తేల్చాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది ఈ విషయాన్ని ఏపీ మైనారిటీ కమిషన్ లోతుగా పరిశీలించాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ కూడా మరో యుపి గా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. టోపీ అనే నెపంతో ఇలా అవమానించడం బాధాకరం మత కోణంతో వ్యవహరించిన సిబ్బందిని వెంటనే తొలగించాలని మానవత్వంతో మెలగాల్సిన సెక్యూరిటీ సిబ్బంది మతం పేరుతో అవమానించడం చాలా బాధాకరం విధి నిర్వహణలో శ్రీశైల క్షేత్రానికి భక్తులను తీసుకెళ్లే బస్సును ఆపడం అవమానకరం దైవదనసానికి వెళ్లే భక్తులకు కూడా మతం రంగు పూలమడం మంచి పద్ధతి కాదని దేవుళ్లకు అన్ని కులాలు మతాలు సమానమేనని దేవుళ్ళకే లేని మతాలు వీరికి ఎందుకని భవిష్యత్తులో ఎటువంటివి పునరుత్వం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అలా పునరుత్తమైతే వైయస్సార్సీపి తరపున మతోన్మాదులను ఎదుర్కొంటామని హెచ్చరించారు.

# కామ్రేడ్ నాగిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం

## -తరిమెల నాగిరెడ్డి విజ్ఞాన కేంద్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పిలుపు

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పేద, బడుగు, బలహీన, శ్రామిక వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని తరిమెల నాగిరెడ్డి విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య, ప్రధాన కార్యదర్శి రాయపనేని హరికృష్ణ, కోశాధికారి పి.వెంకటరత్నం పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో తరిమెల నాగిరెడ్డి 49వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది.ముందుగా ఆయన చిత్రపటానికి నేతలు,ప్రజలు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రామిశెట్టి వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ తరిమెల నాగిరెడ్డి జీవితం అందరికీ ఆదర్శమన్నారు. తాను భూస్వామ్య కుటుంబంలో పుట్టినా దేశంలోని నిరుపేదల అభ్యున్నతి కోసం ప్రతి క్షణం తప్పించారన్నారు.తన భూములను సైతం పేదలకు పంచి పెట్టిన మహానుభావుడని కొనియాడారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజా చైతన్యంతో పోరాటాలు చేయాలని, తీవ్రవాదం తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని భావించి ఆ దిశగా అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా ఆయన ప్రజా సమస్యలను అసెంబ్లీ, పార్లమెంటులోనే కాకుండా కోర్టులో సైతం వినిపించారని ఆయన ప్రసంగాలతో కలగలిపి తాకట్టులో భారతదేశం అనే పుస్తకం విస్తృత ప్రజాధరణ పొందిందని వివరించారు. అధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య, కోశాధికారి పి.వెంకటరత్నం మాట్లాడుతూ తరిమెల నాగిరెడ్డి ఆశయ సాధనలో భాగంగా విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ విజ్ఞాన కేంద్రం ద్వారా అనేక సామాజిక,సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.ప్రధానంగా విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలను అందులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకు ఆశ్రమాలను అలాగే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా తరిమెల నాగిరెడ్డి విజ్ఞాన కేంద్ర భవనాన్ని కూడా నిర్మిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.ఆయన ఆశయసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కన్వీనర్ డబ్ల్యు. రాము,ఐఎఫ్టీయూ తిరుపతి కన్వీనర్ పి.లోకేష్, పిఓడబ్ల్యు జిల్లా కన్వీనర్ ఎం.అరుణ,పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సునీల్,తిరుపతి జిల్లా అధ్యక్షుడు జాకీర్,కార్యదర్శి లోకేష్, అంగన్వాడీ తిరుపతి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఆర్.సుజాత,అలాగే నాయకులు కె.వెంకటరామిరెడ్డి, యండపల్లి వెంకటరమణ పాల్గొన్నారు.



## మంత్రి కొల్లు రవీంద్రకు ఘనస్వాగతం



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర భూగర్భ గనుల శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు మంగళవారం రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర పంచాయతీరాజ్ చంబరు ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బ రామయ్యలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనను శాలువతో ఘనంగా సత్కరించారు.

## శివుని సేవలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ సుదర్శన్‌రావు మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం, స్వామి అమ్మవాళ్ళ శేష వస్త్రాలు అందజేశారు.

## సిడిపిఓకి అంగన్వాడీ కార్యకర్తలు సన్మానం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం అంగన్వాడి ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన పద్మ సునంద, సూపర్వైజర్లు బదిలీపై వెళ్లడంతో వారిని ఘనంగా అంగన్వాడి కార్యకర్తలు సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిడిపిఓ శోభారాని కి స్వాగతం పలికారు. బదిలీ అయిన వారు శ్యామిలీ, ఇందిరా రామకృష్ణ రోజా రమణి రమేష్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవ అవయవాలు అక్రమ రవాణా చట్టరీత్యా నేరం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ప్రగతిసంస్థ ఆధ్వర్యంలో పాపానాయుడు పేట జూనియర్ కళాశాలలో ఘనంగా మానవ అక్రమరవాణా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ బాలబాలికలు ఎదుర్కొంటున్న అక్రమ రవాణా గురించి అక్రమ రవాణా చేసి వాళ్ళ అవయవాలను వారికి తెలియకుండా తీసుకోవడం గురించి తెలియజేశారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫిక్ అనేది జరగడం వలన రకరకాల పనులు చేయు టకు, అవయవాల దోపిడీ జరుగుతుందని అందరూ జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుష ప్రగతి సంస్థ కార్యకర్త సుమలత రాజేశ్వరి హాజరయ్యారు.



## ధన్వంతరి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**మంత్రి కందుల దుర్గేష్‌కు వినతి**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర పర్యాటక సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం వినతిపత్రం సమర్పించారు. మంగళవారం గుడిమల్లం సందర్శించిన మంత్రిని కలిసి ఆయన ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

### అలిపిరి - జూపార్కు మార్గంలో

## వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని అలిపిరి నుండి జూ పార్కు వెళ్ళే మార్గంలో రోడ్డు పక్కన ఎటువంటి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. అలిపిరి నుండి చెర్లోపల్లి వరకు వెళ్ళే మార్గాన్ని మంగళవారం నగరపాలక సంస్థ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అలిపిరి నుండి జూ పార్కు వరకు రోడ్డుకు ఇరువైపులా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి నుండి జూ పార్కు వరకు భవన నిర్మాణ వ్యర్థాలు, ఆహార పదార్థాల వ్యర్థాలను వేయడం వలన కుక్కలు, వన్య ప్రాణులు వస్తున్నాయని అన్నారు.

దీంతో చిరుత పులులు వంటివి రోడ్లపైకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అలిపిరి నుండి రోడ్డు పక్కన ఎక్కడా వ్యర్థాలు వేయకుండా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ప్రత్యేకంగా సిబ్బందితో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, డీసీపీ ఖాన్, డి.ఈ. మధుబాబు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

# విద్యార్థుల పాలిట శాపంగా వసతి గృహాలు

**బీసీ, ఎస్సీ హాస్టల్ బాటలో వైకాపా విద్యార్థి విభాగం ఓబుల్ రెడ్డి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేశారు. అయితే కూటమి ప్రభుత్వంలో పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో సంక్షేమ హాస్టళు సమస్యలకు నిలయాలుగామారి విద్యార్థులపాలిట శాపంగా సంక్షేమ వసతి గృహాలు అయ్యాయని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి ఆరోపించారు. వైఎస్ఆర్సిపి తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర వైయస్ఆర్సీపీ విద్యార్థి కమిటీ పిలుపుమేరకు మంగళవారం నగరంలోని బీసీ, ఎస్సీ హాస్టల్స్‌ను వైయస్సార్ విద్యార్థి విభాగం హాస్టళ్లబాట కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. వసతి గృహాలలోని విద్యార్థులతో సంక్షేమ హాస్టల్లో పడుతున్న ఇబ్బందులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని సమస్యలను కరపత్రం ఇచ్చి అందులో నింపాలని విజ్ఞప్తి చేశారు. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ వసతి గృహాలలో అపరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థుల అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేశారని, అందులో ముఖ్యంగా ప్రభుత్వ విద్యని లేకుండా చేయాలన్న కుట్ర చేస్తుందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు కూటమి ప్రభుత్వానికి కనిపించకపోయాయని, సాక్షాత్తు హైకోర్టు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ప్రశ్నిస్తానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించకుండా మౌనం వహిస్తున్నారని చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో తెస్తే కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటి నాశనం చేస్తూ వస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నగర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు జస్వంత్ కుమార్ రెడ్డి, చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఎన్ ప్రదీప్ కుమార్, విద్యార్థి నాయకులు వెంకటేష్, బాబు ప్రసాద్, చక్రి, ఓంప్రకాష్ రెడ్డి, మధు, ఢిల్లీ, జయప్రకాష్, చక్రిధర్ పాల్గొన్నారు.

## సుపరిపాలన ద్వారా గ్రామ సమస్యలు పరిష్కారం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల



మేరకు మంగళవారం ఏర్పేడు మండలం మడిబాక, రాజులకండ్రిగ గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది కాలంలో టిడిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి గ్రామ ప్రజలకు తెలియజేసి, రాష్ట్ర అభివృద్ధి ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికి సాధ్యమవుతుందని, చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని గ్రామ ప్రజలకు తెలియజేసిన మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజనాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, పేరం ధనంజయులు నాయుడు, పున్నారావు, రాయపనేని మల్లిఖార్జున నాయుడు, రవి నాయుడు, శివశంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, మోహన్ నాయుడు, సూరినాయుడు, బాబునాయుడు, హరిప్రసాద్, సుధాకర్, భక్తవాచలనాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, దినకర్‌నాయుడు, పళని, పి.రమేష్, సారథి, శ్రేనివాసులు రాజు, సుబ్రహ్మణ్యం రాజు, చంగలరాజు, పట్టాభి, మురళి రాజు, మాధవరాజు, రమణరాజు, వరదరాజు, చిరంజీవులు నాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, యాదవ్, డాక్టర్ మునెయ్య,క్రిష్ణప్ప మొదలియర్, సీతపతి ఆచారి, క్రిష్ణవేణి, హంస, గౌరీ, గుణయాదవ్, రాచటి సుబ్రహ్మణ్యం, భూపతి నాయుడు, కె. దొరస్వామి, రమేష్ యాదవ్, రవిరెడ్డి, నరేంద్ర, పూడి మురళి, బాలకృష్ణ, జయప్రకాశ్ నారాయణ, అశ్వాదామా, రాఘవేంద్ర, మునెయ్య, మాణి, నరసింహులు నాయుడు, జి. సుబ్బు యాదవ్, సత్యం, ఎస్.అంకయ్య, ప్రసాద్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మడిబాక, రాజులకండ్రిగ పంచాయతి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కిట్ కళాశాల పునఃప్రారంభం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఆధ్వర్యంలో నెలకొల్పబడిన శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ (స్కిట్) ఎట్టకేలకు మంగళ వారం పునఃప్రారంభమైంది. స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభానికి నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం శాసనసభ్యులు బొజ్జలవెంకట సుధీర్ రెడ్డి, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్‌రావు హాజరై కళాశాల ప్రారంభించారు. కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తండ్రి ప్రజల గోపాలకృష్ణారెడ్డి 1997లో తన మానస పుత్రికగా స్కిట్ కళాశాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తలమానికంగా తీర్చిదిద్దిన స్కిట్ కళాశాల రాష్ట్రంలోనే పేరు గడించినట్లు తెలిపారు. వివిధ కారణాలరీత్యా కళాశాల మూతపడటంతో అటు తరువాత అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రతినిధులు ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవని చెప్పారు. తాను ఎమ్మెల్యే కాగానే తన తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేయడంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో కళాశాల ప్రారంభించడం పట్ల ఆనందంగా ఉందని తెలిపారు. కళాశాల ప్రారంభం కావడంతో స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ రావు, శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఈవో బాపిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారికి ఆస్తి విరాళం

**భాస్కర్‌రావు స్ఫూర్తితో తమ ఇంటిని టీటీడీకి విరాళంగా ఇచ్చిన దంపతులు**

**తిరుమల మేజర్‌న్యూస్:** హైదరాబాద్ మల్కాజ్ గిరిలోని వసంతపురి కాలనీకి చెందిన టి.సునీత దేవి, టి.కనక దుర్గ ప్రసాద్ దంపతులు రూ.18.75 లక్షల విలువైన 250 చదరపు గజాల గల తమ ఇంటిని మంగళవారం శ్రీవారికి విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్ రావు ఇటీవల తన మరణానంతరం వీలునామా ద్వారా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి రూ.3కోట్లు విలువైన ఇంటిని, రూ.66లక్షల బ్యాంకులోని ఫిక్సిడ్ డిపాజిట్లను టీటీడీకి విరాళంగా ఇవ్వడం విదితమే.స్వర్గీయ భాస్కర్ రావు స్ఫూర్తితో టి.సునీత దేవి, టి.కనక దుర్గ ప్రసాద్ దంపతులు తమకు సంతానం లేకపోవడంతో తమ తదనంతరం తమ ఆస్తి శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామివారిపై అపారమైన భక్తిని చాటుకున్నారు. ఆస్తికి సంబంధించిన పత్రాలను మంగళవారం తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారిపై అపారమైన భక్తితో తమ ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని దాతలను అదనపు ఈఓ అభినందించారు.



# ఎఫ్‌సిఓ చట్టం అతిక్రమించిన వారిపై
# చట్టపరమైన చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఎఫ్ సి ఓ -1985 ఎరువుల చట్టం క్రింద నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రకటనలోని సారాంశం క్రింది విధంగా ఉన్నది జిల్లాలో జూన్ నెలలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు పంటలు వేయకపోయినా కూడా ఇంకా యూరియా దొరకదు అన్న అపోహతో ప్రయివేటు మరియు రైతు సేవ కేంద్రాల వద్ద రైతులు బారులుగా నిలబడడం గమనించడం జరిగింది,గత మూడు సంవత్సరములకు సంబంధించిన పంటల విస్తీర్ణమునకు ఎరువులు అనగా ముఖ్యముగా యూరియా నిల్వలు జిల్లాకు వచ్చిన అమ్ముడు అయిన వివరములు: వ్యవసాయ శాఖాకు సంబంధించి పంటల విస్తీర్ణం 2023లో 36,984 హెక్టార్లు గాను, 2024లో: 45,534 హెక్టార్లు గాను, 2025లో 8,142 హెక్టార్లు గాను, ఉద్యాన శాఖకు సంబంధించి పంటల విస్తీర్ణం 2023లో 52,749 హెక్టార్లు గాను, 2024లో 52,749 హెక్టార్లు గాను, 2025లో 52,749 హెక్టార్లు గాను, పట్టు పరిశ్రమల శాఖకు సంబంధించి 2023లో 4,020 హెక్టార్లు గాను, 2024లో 4,010 హెక్టార్లు గాను, 2025లో 1,889 హెక్టార్లు (జూలై 2025 వరకు). ఖరీఫ్ 2023 సంవత్సరానికి గాను ప్రభుత్వ నిల్వలు 6,547 మెట్రిక్ టన్నులు, అవసరమైన మొత్తం 9,567 మెట్రిక్ టన్నులు, మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవి 1,614 మెట్రిక్ టన్నులు, అమ్మినవి 8386 మెట్రిక్ టన్నులు. ఖరీఫ్ 2024 సంవత్సరానికి గాను ప్రభుత్వ నిల్వలు 6,152 మెట్రిక్ టన్నులు, అవసరమైన మొత్తం 11,700 మెట్రిక్ టన్నులు, మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవి 17,852 మెట్రిక్ టన్నులు, మిగిలిన యూరియా 9,599 మెట్రిక్ టన్నులు, ఖరీఫ్ 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వ నిల్వలు 4,118 మెట్రిక్ టన్నులు, అవసరమైన మొత్తం 7,397 మెట్రిక్ టన్నులు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవి 11,515 మెట్రిక్ టన్నులు మిగిలిన యూరియా 7,910 మెట్రిక్ టన్నులు. యూరియా వివరములలో వెళ్ళితే ఖరీఫ్ 2023 ఖరీఫ్ 2024 సంవత్సరములలో 8,386 ఎం టి ఎస్ 9,599 ఎం టీ ఎస్ యూరియా అమ్ముడుపోగా ఖరీఫ్ 2025 వ సంవత్సరములకు కేవలం 8,142 హెక్టార్ల పంట మాత్రమే వ్యవసాయ శాఖకు సంబంధించి సాగు నమోదు కాగా యూరియా మాత్రము 7910 క (జులై 28 వ తేదీ నాటికి) అమ్ముడు పోవడం జరిగిందని, ఇక పోతే ఉద్యాన శాఖ విషయానికి వస్తే ఉద్యాన శాఖలో చాలా వరకు దీర్ఘకాలిక పంటలు అనగా పండ్ల తోటలు ఎక్కువగా పండిస్తారు పండ్ల తోటలకు నత్రజని, భాస్వరం మరియు పొటాషియం తగిన మోతాదులో ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. కావున పండ్ల తోటలకి సంబంధించిన రైతులు కొంప్లెక్స్ ఎరువులను ఎక్కువగా వాడుతూ ఉంటారు. అనగా 20-20-013, 15-15-15 మొదలైనవి మల్బరీ విషయానికి వస్తే మల్బరీ ఆకుకు ఎక్కువగా యూరియా వాడడం వలన పట్టుదారము సరైన నాణ్యత వుండదు అని ఆ శాఖా అధికారులు మరియు రైతులకు కూడా వివరిస్తున్నారని, యూరియా దొరకదు అని దుకాణాల వద్ద రైతులు బారులుగా నిలబడి యూరియా తమ భవిష్యత్ అవసరాల కోసము తమ తమ ఇండ్లల్లో నిల్వ చేసుకుంటున్నారు. ఇది చట్ట రీత్యా నేరము రైతులకు తమ అవసరాలకు ఒక బస్తా యూరియాను కొనగోలు చేసుకోవచ్చు, అంతే కానీ 2-3 బస్తాల యూరియాను అక్రమముగా తమ ఇండ్లలో నిల్వ చేసుకోకూడదు. అదేవిధముగా వ్యాపారులు కూడా రైతుల అవసరం గమనించి ఎక్కువ ధరలకు అమ్మిన, దాచి పెట్టిన, చట్టరీత్యాచర్యలుతీసుకోబడతాయని, అదే విధముగా వ్యవసాయ అధికారులు అప్రమత్తముగా ఉండి యూరియా స్టాకులు ఏ దూకాణదారులకు వస్తున్నాయో కొంటున్న రైతులు నిజంగా పంట వేస్తున్నారా, నిజమైన రైతా కాదా అని నిర్ణయించుకొన్న తరువాత మాత్రమే యూరియా బస్తా అందే విధముగా చూడాలన్నారు. అంతేకాక వ్యవసాయ అధికారులు ఎఫ్ సి ఓ1985 ఎరువుల చట్టం క్రింద నిబంధనలను అతిక్రమించిన వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అదే విధముగా అధికారులకు తెలిసి యూరియా డైవర్షన్ జరిగిన లేదా సరిగా తమ విధులు నిర్వహించక పోయినా కూడా అధికారుల పైన కూడా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.



## తెదేపా కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన విప్

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం గ్రామం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రభాకర్ మొదలియార్ ఆకస్మిక మృతిచెందాడు. అతని కుటుంబానికి గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ కార్యకర్త పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు జగన్నాథం, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, ఎమ్మెల్యే అన్న రాజా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగి మలేరియా వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముడిపపనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైదధికారి డాక్టర్ సృజన వైద్య సిబ్బంది అడవినాతుని కుంట హైస్కూల్ నందు మంగళవారం డెంగీ మలేరియా జ్వరాలు హ్యాండ్ వాష్ యుక్త వయసు బాలికలు కు వ్యక్తి గత పరిశుభ్రత రక్త హీనతపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియ చేసారు.

## బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు

**- ప్రభుత్వ హాస్టల్ సమస్యలను పరిష్కరించండి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న హాస్టల్స్ లో సమస్యలు అలాగే ఉన్నాయని, వెంటనే వాటిపై దృష్టి సారించి పేద విద్యార్థుల చదువులు సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, భగత్ రవిలు ప్రభుత్వ హాస్టల్స్ సమస్యల వివరాలతో కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పుత్తూరు బీసీ హాస్టల్ ప్రైవేట్ భవనంలో కొనసాగిస్తున్నారని, బిల్డింగ్ యాజమాన్యం హాస్టల్లో ఖాళీ చేయాలని చెప్పడంతో విద్యార్థులు ఆయోమయంలో ఉన్నారని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం ఎంత భవనాలను కేటాయించి హాస్టల్సు నిర్వహించాలని కోరారు. పాకాలలో ఎస్సి, బీసీ ఎస్ఎమ్మైచ్ కళాశాల హాస్టల్ లేక అనేక మంది విద్యార్థులు అవస్థలుపడుతున్నారని తెలిపారు. చంద్రగిరి బీసీ బాలికల హాస్టల్ లోనే కళాశాల విద్యార్టినిలను కొనసాగాడంతో సరిపడినంత గదులు లేక విద్యార్థినిలు ఒకే గదులో 20-25 మంది ఉండే పరిస్థితి నెలకొంది అన్నారు. అలాగే సత్యవేడు ఎస్సి నియోజగవర్గం అయినప్పటికీ అక్కడ ఎస్సి కళాశాల హాస్టల్ బిల్డింగ్ పాతబడి పోయి బీసీ హాస్టల్ లో తలదాచుకునే పరిస్థితి ఉందని, బీసీ కళాశాల హాస్టల్ పాత భవనంలో పెంకులు గల గదుల్లో ఉంటూ వర్షం వస్తే ఆ పెంకులు ఊడి విద్యార్థుల తలలు ఎక్కడ పగిలిపోతాయో అంటూ బిక్కు బిక్కు అని భయపడే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే సత్యవేడు లోని హాస్టల్ ను సందర్శించి వారి సమస్యలును పరిష్కరించాలని కోరారు. అలాగే సూళ్లూరుపేట, వేంకటగిరి, నాయుడుపేట లో విద్యార్థులకు సరిపడ హాస్టల్ లేక దూరప్రాంతాల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతి ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా నాయకులు శివ ఉన్నారు.



## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## అక్రమ లేఔట్‌లను రెగ్యులైజేషన్ చేసుకోండి

**- శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ కమిషనర్ సంజీవ కుమార్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం పరిదిలో లే-ఔట్ రెగ్యులరైజేషన్, పీనలైజేషన్‌కు సంబంధించిన యజమానుదారులకు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ సంజీవి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లే-ఔట్ రెగ్యులరైజేషన్. పీనలైజేషన్‌కు సంబంధించి గతంలో జారీ చేసిన జీవో నెం. 10, ది.08.01.2020ను సవరిస్తూ, తాజాగా జీవో నెం.134, ది.26.07.2025 విడుదల చేసింది. ఈ ఉత్తర్వులు ప్రకారం, 2025 జూన్ 30 లోపు అనధికార లే-ఔట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవడానికి మరోసారి అవకాశం కల్పించారు. ప్రభుత్వం పేర్కొన్న విధంగా, ఈ ఉత్తర్వులు విడుదలైన తేదీ నుండి 90 రోజులలోగా, అంటే 2025 అక్టోబర్ 24 లోపు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు దారులు పురపాలక శాఖ నిబంధనలకు అనుగుణంగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు పటిష్టమైన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకోసం పురపాలక సంఘం వెబ్‌సైట్ లేదా టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించ వచ్చని శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ వి.సంజీవ్ కుమార్ తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కొని తమ ప్లాట్లను చట్టబద్ధం చేసుకు నేందుకు ముందుకు రావాలని కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ వీ.నారాయణన్



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో ఇస్రో అధికారులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించారు. దర్శనం అనంతరం ఇస్రో చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ చాలా ముఖ్యమైన శాటిలైట్‌ను లాంచ్ చేయబోతున్నాం. ఇందులో రెండు ముఖ్యమైన పేలోడ్స్ ఉంటాయి. ఈ శాటిలైట్‌ను ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించారు. జీఎస్ఎల్వీ మార్క్-2 రాకేష్ ద్వారా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నాం. రేపు ఉదయం 5.40 నిమిషాలకు ఈ ప్రయోగం జరగనుంది. భూ ఉపరితలం పరిశీలన, ఉపద్రవాల హెచ్చరికలు, అనేక రకాలుగా ఈ శాటిలైట్ ఉపయోగపడనుంది. 12 రోజుల్లో భూమి మొత్తము చుట్టేస్తుంది. శాటిలైట్ ద్వారా వచ్చే డేటా ను గ్లోబల్ కమ్యూనిటీ వెల్ఫేర్‌కు ఉపయోగపడుతుంది.

## వరలక్ష్మీ వ్రతానికి జూలై 31న ఆన్‌లైన్‌లో టికెట్లు జారీ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుచానూరులో ఆగస్టు 8వ తేదీ శుక్రవారం శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఆస్థానమండపంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఈ వ్రతాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.భక్తులు నేరుగా వ్రతంలో పాల్గొనేందుకు జూలై 31న ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో 150 టికెట్లు జారీ చేస్తారు. అదేవిధంగా ఆలయం సమీపం కౌంటర్‌లో ఆగస్టు 7న ఉదయం 9 గంటలకు కరెంట్ బుకింగ్‌లో 150 టికెట్లు విక్రయిస్తారు. రూ.1000/- చెల్లించి భక్తులు టికెట్ కొనుగోలు చేయవచ్చు. ఒక టికెట్‌పై ఇద్దరు గృహస్తులను అనుమతి స్తారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, ఊంజల సేవ, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం సేవలను టిటిడి రద్దు చేసింది.

## టీడీపీ నాయకుడు యువరాజులు నాయుడును పరామర్శించిన ఎమ్మెల్యే



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు తెలుగుదేశం నాయకులు యువరాజుల నాయుడు సోదరుడు జితేంద్ర నాయుడు మృతిపై ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం పెనుమూరు మండలం సామిరెడ్డిపల్లి గ్రామంలో జితేంద్ర నాయుడు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, వెంకటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## కూటమి పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి

**- తొట్టంబేడు మండలం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు**



**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు మేరకు తొట్టంబేడు పంచాయతీలోని చిలకా వారి కండ్రిగ ఈదులగుంట, గ్రామ పంచాయతీలో తొలి అడుగు పిలుస్తుంది రా కదలిరా కార్యక్రమం నిర్వహించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నికి తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు రావెళ్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో బూత్ ఇంచార్జ్ దళవై వెంకటేష్, కిష్టయ్య, చంద్ర, శ్రీను, భీమల భాస్కర్, చిలకూరు మని, మారయ్య, శివ, బాబ్జీ, రాజా, , రామయ్య, కిష్టయ్య, యూనిట్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు, , చింతబట్ల భాస్కర్ నాయుడు, రామానాయుడు భయ్యా రెడ్డి, రాజేంద్ర, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, సుశేఖర్ నాయుడు, కనపర్తి శంకర్ నాయుడు, కనపర్తి మురళి నాయుడు, మోహన్, నాయుడు, జగన్నాథ నాయుడు ,శంకరయ్య, వెంకట కృష్ణయ్య, కనపర్తి చలపతి, ఎస్సీ నాయకులు తొట్టంబేడు మండల సెల్ అధ్యక్షులు నెలబల్లి సునీల్ సింగమల భాస్కరయ్య, గున్నయ్య, ఈదూరు పెంచలయ్య, చీకటి వేణు, చట్టత్తూరు మని, చంద్ర, కల్లిపూడి సుబ్రహ్మణ్యం, ఎక్స్ సర్పంచ్ చలపతి, విజయకుమార్, మహిళా నాయకులు సరోజనమ్మ, రమాదేవి, చంద్రకళ, మాధవి, రత్న, సుప్రియ, నీరజ, అమ్ములమ్మ, గజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** నగరం లోని స్థానిక కన్నన్ కళాశాలలో మంగళవారం జిల్లా మహిళా సంక్షేమ శాఖ పీ డి వెంకటేశ్వరి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ చందూరాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రీ మ్యారిటల్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండ్ స్టేట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ వెంకటేశ్వరి ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ లో ప్రీ మారిటల్ కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి ల చే ప్రీ మ్యారిటల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగిందన్నారు. మహిళా సంక్షేమ శాఖ పిడి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరగవలసిన ఈ అవగాహన కార్యక్రమం తొలుత జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం లోని స్థానిక కన్నన్ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగిందన్నారు.




## ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి అజెండా :ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమ అభివృద్ధి కూటమి లక్ష్యమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని తొండమనాడు, పుల్లారెడ్డి కండ్రిగ పంచాయతీల్లో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం బిసి చైర్మన్ నరసింహా యాదవ్ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందాయో, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇక ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి అందజేస్తున్న సంక్షేమ నిధులతో, రాష్ట్రంలో అనేక సంక్షేమాలు పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు లబ్ది చేకూరుస్తున్నామని ,ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పోయినప్పుడు ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి పథకాలు ద్వారా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని కోరడంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయంతో మహిళా సాధికారత లక్ష్యంగా వారి అభివృద్ధికి సంక్షేమ పథకాలను అందజేసి మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కింతలు కృష్ణ యాదవ్, రంగినేని చెంచయ్య నాయుడు, రమేష్ యాదవ్, పలువురు నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 1, 2వ తేదీల్లో వెంగమాంబ వర్ధంతి ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వరస్వామికి అపర భక్తురాలైన భక్త కవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 208వ వర్ధంతి ఉత్సవాలు ఆగస్టు 1, 2వ తేదీల్లో తిరుమల, తిరుపతి, తరిగొండలో ఘనంగా జరుగనున్నాయి.

**తిరుపతిలో...** తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆగస్టు 1వ తేదీన ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు, ఉదయం 10 గంటలకు తరిగొండ వెంగమాంబసాహిత్యంపై సదస్సు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 2వ తేదీ ఉదయం 9 గంటలకు ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న తరిగొండ వెంగమాంబ విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటిస్తారు. అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10.30 గంటలకు సంగీత కచేరి, ఉదయం 11.30 గంటలకు హరికథ, సాయంత్రం 6 గంటలకు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**తిరుమలలో...** ఆగస్టు 2వ తేదీ ఉదయం 9 గంటలకు తిరుమలలోని తరిగొండ వెంగమాంబ బృందావనంలో టీటీడీ ఉన్నతాధికారులు పుష్పాంజలి సమర్పించనున్నారు.

**తరిగొండలో...** వెంగమాంబ జన్మస్థలమైన తరిగొండలో కొలువైన లక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో ఆగస్టు 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీలక్ష్మీనృసింహస్వామి వారికి కల్యాణోత్సవం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చాముండేశ్వరి నోట్ బుక్స్ వితరణగా అందజేశారు. విద్యార్థులు నోట్ బుక్స్‌ను వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులకు వితరణగా నోట్ బుక్స్‌ను అందజేసిన ప్రధానోపాధ్యాయురాలను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



## మిథున్ రెడ్డి క్షేమం కోరుతూ వైకాపా ఆధ్వర్యంలో విశేష పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** లిక్కర్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఆయన క్షేమం కోరుతూ



వైకాపా ఆధ్వర్యంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం నందు విశేష పూజలు నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వాటిని ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే వైకాపా నేతలను అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెడుతున్నారని విమర్శించారు. మిథున్ రెడ్డి వెంటనే విడుదల కావాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి,జిల్లా నాయకుడు హరీష్ రాయల్ ,సర్పంచ్ శ్రీరాం భరత్,వరుణ్, జిల్లా గ్రీవెన్స్ కార్యనిర్వాహణ కార్యదర్శి పవన్ రాయల్,మండల కార్యదర్శి నాగరాజా, బోయకొండ మాజీ చైర్మన్ మిదింటి శంకర్ నారాయణ, జంగాలపల్లి రమణ,సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి, సర్పంచ్ మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, అమర్నాథ్, విజయ్ కుమార్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** డెంగీ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు డిఎంహెచ్ఓ సుధారాణి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ జిల్లాలో 62డెంగీ కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. వర్షాకాలం తర్వాత వాతావరణ మార్పులు సర్వసాధారణమన్నారు. ఈ కారణంగా వైరల్ ఫీవర్లు వస్తున్నాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అవసరమైన వారికి మందులన్నీ అందుబాటులో ఉంచామన్నారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె కోరారు.



## ప్రజల సౌకర్యాలకు అధిక ప్రాధాన్యత

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజలకు తగిన మౌళికవసతులు, సౌకర్యాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే 27వ వార్డు పరిధిలో పర్యటించారు. గంగినేని చెరువు వద్ద డీపనింగ్ చేసి, కొత్త మోటార్ బిగించిన బోరును ప్రారంభించారు. స్థానిక మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక వార్డు సచివాలయాన్ని పరిశీలించారు. సచివాలయం ద్వారా అందించే ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని వార్డు కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం కాజూరు చెరువును పరిశీలించారు. కాజూరు చెరువు కట్ట, చెరువు సుందరీకరణ పనులపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇందు, ఇతర నాయకులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టల్ బాటతో కూటమిలో భయం


**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించడం చేతగాని కూటమి ప్రభుత్వం వాస్తవాలు వెలుగు చూసి ఎక్కడ ప్రజాగ్రహం పెల్లుబుకుతుందోనన్న భయంతో తమ హాస్టళ్ల బాటకు ఆటంకం కలిగిస్తోందని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ప్రేమ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్లో బాటలో రెండవ రోజు మంగళవారం
వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బైరాగి పట్టెడ లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ ను వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కూటమి బండారం బయటపడుతుందని నెపంతో అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం సంక్షేమ హాస్టల్లో బాటకు ఆటకు కలిగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ తమను హాస్టళ్లలోకి ప్రవేశించనీయకుండా తలుపులు మూయించేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డీవో, ఎమ్మార్వో అనుమతి కావాలంటూ తమ కార్యక్రమానికి అడుగున అడ్డుపడ్డారని పేర్కొన్నారు. లేకుంటే పోలీసు కేసులు నమోదు చేస్తామంటూ బెదిరించారన్నారు. విద్యార్థులను కలవడానికి విద్యార్థి నేతలు ఎవరి దగ్గరా అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తలుపులు మూసినా.. పోలీసు కేసులు పెట్టినా.. విద్యార్థులను కలవకుండా తమను ఆపడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాలతో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ చేపట్టిన సంక్షేమ హాస్టళ్ల బాట, కూటమి ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా కొనసాగడం.. ఎక్కడికక్కడ తిష్ట వేసిన సమస్యలన్నీ వెల్లడి అవడం.. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల నిర్వాకం ఫలితంగా దినదిన గండం – నూరేళ్ళ ఆయుష్షులా మారిన వసతిగృహ విద్యార్థుల వాస్తవ దుర్భర జీవనం వెలుగులోకి రావడం.. ఇటు విద్యార్థులు అటు వారి తల్లిదండ్రుల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతుండడం.. తదితర పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది.
ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ముని, మహేష్, హేమంత్, బోస్ ప్రణీదీప్, పవన్, సాయి, గౌతమ్ పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు గోడపత్రికల ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక తరగతుల గోడపత్రికలను మంగళవారం నారాయణపురం లోని పి డి ఎస్ సి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సునీల్, జిల్లా కార్యదర్శి లోకేష్, జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఆగస్టు 4,5,6 తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర విద్యారంగ పరిస్థితులు–కర్తవ్యాలు, పిడిఎస్యు నిర్మాణం–పని విధానం, సోషల్ మీడియా ప్రభావం–ఫలితాలు–దుష్ఫలితాలు, జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై నాయకులు వివరిస్తారని తెలియజేశారు. ఈ సమావేశాలకు విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

## పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

**యాదమరి: మేజర్ న్యూస్:** యాదమరి పోలీసు స్టేషన్ ను చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు .స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించాలని ఎస్ఐ ఈశ్వర్ ను ఆదేశించారు.అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహన వివరాలను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని ఈ సందర్భంగా ఎస్ఐ కు సూచించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## వివిధ దొంగతనాలు కేసుల్లో ప్రతిభ కనబరిచిన శ్రీకాళహస్తి పోలీసులకు రివార్డులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ అదేశాలుతో పలు కన్నపు నేరాలు చేసే అతనిని పట్టుకుని అతని వద్ద నుండి సుమారు 27 లక్షలు విలువ గల 248.7 గ్రాములు బంగారు ఆభరణాలు. మూడు మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్న శ్రీకాళహస్తి ఒకటో పట్టణ పోలీసులకు అవార్డులు ప్రకటించడం జరిగింది. మంగళవారం తిరుపతి జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పి శ్రీకాళహస్తి ఒకటవ, రెండవ పట్టణ, తొట్టంబేడు. బి ఎన్ కండ్రిగ, నాయుడుపేట గూడూరు పోలీస్ స్టేషన్ లలో పరిధిలో 9 కన్నపు నేరాలకులకు పాల్పడిన ముద్దాయిని అరెస్ట్ గురించి వివరాలను వెల్లడించారు. 28 తేది సోమవారం సుమారు 04.00 గంటలకు ముద్దాయి ఇంటి ముందర వెంకటేశ్వర పురం, జనార్ధన్ రెడ్డి కాలని, పెన్నా నది బ్రిడ్జి దగ్గర, నెల్లూరు టౌన్ జిల్లా.అరెస్ట్ చేశారు. ముద్దాయి మీదూరి సునీల్, వయస్సు 29 సంవత్సరాలు, తండ్రి పేరు ఎం జాని, బోడిగాడి తోట, పాత చెక్ పోస్ట్ దగ్గర, జాఫర్ సాహెబ్ కాలవ కట్ట, నెల్లూరు, ప్రస్తుతం నివాసం వెంకటేశ్వర పురం, జనార్ధన్ రెడ్డి కాలని, పెన్నా నది బ్రిడ్జి దగ్గర, నెల్లూరు టౌన్ జిల్లా. టగతంలో ఈ ముద్దాయిలపై శ్రీకాళహస్తి పట్టణం, నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్, నవాబ్ పేట, కావలి, కొడవలూరు, రేణిగుంట, కడప బద్వేల్, ఖాజీపేట, ఇందుకూరు పేట, నాయుడు పేట, బుచ్చిరెడ్డి పాలెం, నెల్లూరు బాలాజీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిదిలో సుమారు 28 కేసులు వుండి జైలుకు కూడా వెళ్లడం జరిగింది. ఇతనిపై నెల్లూరు-2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా వుంది.
**కేసులు వివరాలు :** శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ , నాయుడుపేట. గూడూరు చుట్టు పక్కల ప్రాంతాలలో గత కొంత కాలముగా జరుగుతున్న కన్నపు నేరాలు కేసులను చేదించడానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా శ్రీకాళహస్తి వన్



టౌన్ పోలీసులు నిన్నటి దినం అనగా 28-07-2025 నాడు సాయంత్రం 4.00 గంటలకు నెల్లూరు టౌన్ జిల్లా, పెన్నా నది బ్రిడ్జి దగ్గర, జనార్ధన్ రెడ్డి కాలని, వెంకటేశ్వర పురం, ముద్దాయి ఇంటిలో సుమారు 27 లక్షలు విలువ గల 248.7 గ్రాములు బంగారు ఆభరణాలు. ఒక మూడు మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయి మీదూరి సునీల్ చెడు వ్యసనాలకు బానిసై ఇతను రాత్రి పూట తాళం వేసి వున్న ఇళ్లను టార్గెట్ చేసుకొని ఆ ఇంటి డోర్ లను, తాళాలను పగులగొట్టి ఇంటిలో వున్న బంగారు నగలు, వెండి వస్తువులు, డబ్బులు. ఇతర వస్తువులను దొంగతనం చేసి వాటి ద్వారా వచ్చే డబ్బులను జల్సాలకు, చెడు వ్యసనాలకు ఖర్చు చేసేవాడు. ఈ ముద్దాయిలును పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన శ్రీకాళహస్తి ఒకటో పట్టణం పోలీస్ స్టేషన్ సీఐ. డీ గోపి, తొట్టంబేడు ఎస్సై రామాంజనేయులు వారి సిబ్బంది జె.హేమాద్రి పిసి. శంకరయ్య పిసి. .అరుణ్ కుమార్. భరత్ పిసి. బాబు పిసి. బాల కృష్ణ పిసి. గంగాధర్ పిసి. చటర్జీ పిసి. వారిని జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ అభినందించి, రివార్డులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, అదనపు ఎస్పి నేర విభాగం. కె నరసింహామూర్తి డి.ఎస్.పి, శ్రీకాళహస్తి పాల్గొన్నారు.

## తీర ప్రాంత వాతావరణ స్థితిస్థాపకతను పెంపొందించాలి

**– పులికట్ సరస్సు, నెలపట్టు పక్షి అభయారణ్యం పరిసర ప్రాంతాల్లో 2025 సంవత్సరానికి సంబంధించి వార్షిక కార్యాచరణ ప్రణాళిక కింద చేపట్టబోయే వాటర్‌షెడ్ ఉపాధి ఆధారిత కార్యక్రమాలపై చర్చించిన జిలా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తీర ప్రాంత వాతావరణ స్థితిస్థాపకతను పెంపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నందు జిల్లాలోని పులికట్ సరస్సు, నెలపట్టు పక్షి అభయారణ్యం పరిసర ప్రాంతాల్లో 2025 సంవత్సరానికి సంబంధించి వార్షిక కార్యాచరణ ప్రణాళిక (%ూబ్రా%) కింద చేపట్టబోయే వాటర్‌షెడ్ ఉపాధి ఆధారిత కార్యక్రమాలపై , %+జఖీ–జుజ=×జజ% ప్రాజెక్టు పురోగతిపై జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అటవీ సంరక్షణాధికారి సెల్వం ఐ. ఎఫ్. ఎస్.,, డి.ఎఫ్.ఓ. వివేక్, ఇతర సంబందిత అధికారులతో కలసి జిల్లా స్థాయి సమన్వయ కమిటీ (%ఇూజజ%) సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తీర ప్రాంత వాతావరణ స్థితిస్థాపకతను పెంపొందించే విధంగా జిల్లాలోని పులికట్ సరస్సు, నెలపట్టు పక్షి అభయారణ్యం పరిసర ప్రాంతాల్లో 2025 సంవత్సరానికి సంబంధించి వార్షిక కార్యాచరణ ప్రణాళిక (%ూబ్రా%) కింద చేపట్టబోయే వాటర్‌షెడ్ ఉపాధి ఆధారిత కార్యక్రమాలపై సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. వాటర్‌షెడ్ అభివృద్ధి పనులు సమర్థంగా ఉండడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, ప్రత్యేకంగా మత్స్యకారుల ఆదాయాన్ని పెంచే విధంగా ఉపాధి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. వ్యవసాయాధారిత శిక్షణా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, స్థిరమైన సాగు, సామర్థ్య వృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. అలాగే సమగ్ర ఉపాధి అభివృద్ధి కోసం సంబందిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సముద్ర పాచి సాగు, అలంకార మత్స్య పెంపకంపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలోని %ఇూజజ% కమిటీ సభ్యులకు సముద్ర పాచి సాగు ప్రకృతి వ్యవసాయ ప్రదేశాలకు అవగాహన యాత్రను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యకమంలో డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ (వన్యప్రాణి), సుల్లూరుపేట హరిక డి.ఆర్.ఓ. నరసింహులు, అడిషినల్ ఎస్.పి. వెంకట్రావు, డి.పి.ఓ సుశీల దేవి, డి.ఆర్.డి.ఏ పి.డి శోభన్ బాబు, డ్వామా పి.డి శ్రీనివాస రావు, మునిసిపల్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్, సి.పి.ఓ. వెంకటేశ్వరులు, ఉద్యానవన శాఖాదికారి, వ్యవసాయ శాఖా అధికారి, అటవీ శాఖ అధికారులు, ల్యాండ్ అండ్ సర్వ్ ఏ.డి అరుణ్ కుమార్, జిల్లా అధికారులు, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.